Crime Mirror QR Code

https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
26-10-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:13
సంచిక: 352

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## మూసీ పునరుజ్జీవం.. బాపూ ఘాట్ అభివృద్ధి



### హైదరాబాద్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

### వీటిని అడ్డుకోవాలని చూస్తున్న బిఆర్ఎస్, బిజెపి

### సిఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు

మూసీ పునరుజ్జీవాన్ని, బాపూ ఘాట్ అభివృద్ధిని బీజేపీ వ్యతిరేకిస్తోంది. కానీ గాంధీ వారసులుగా అంతర్జాతీయ స్థాయిలో బాపూ ఘాట్‌ను అభివృద్ధి చేసి తీరుతాం.

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మూసీ పునరుజ్జీవాన్ని, బాపూ ఘాట్ అభివృద్ధిని బీజేపీ వ్యతిరేకిస్తోంది. కానీ గాంధీ వారసులుగా అంతర్జాతీయ స్థాయిలో బాపూ ఘాట్‌ను అభివృద్ధి చేసి తీరుతాం. కానీ బీజేపీ, బీఆర్ఎస్ వీటిని ఎందుకు అడ్డుకోవాలని చూస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. సదరన్ రైజింగ్ సమ్మిట్ లో పాల్గొన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక విషయాలు వెల్లడించారు. గాంధీ ఐడియాలజీ కేంద్రం గా బాపూ ఘాట్‌ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తామని రేవంత్ రెడ్డి అన్నారు.

- మిగతా 2వ పేజీలో




## సిజెఐగా జస్టిస్ ఖన్నా 11న ప్రమాణం

### ఆరు నెలలపాటు పదవిలో కొనసాగున్న ఖన్నా

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** భారత సుప్రీం తదుపరి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నియామకానికి కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఆమోదం తెలిపింది.

- మిగతా 2వ పేజీలో



## ఒడిషాలో తీరం దాటిన దానా తుఫాన్

### తీరం వెంట 120 కి.మీ వేగంతో గాలులు

### గాలుల ధాటికి పలుచోట్ల నేలకూలిన చెట్లు

### తీరప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలు

**విశాఖపట్టణం,(క్రైమ్ మిర్రర్):** వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన 'దానా' తుపాను తీరం దాటింది.

## కరెంటే ఛార్జీలే తెలంగాణ ఉద్యమ పునాది



### కాంగ్రెస్ పది నెలల పాలనలో మళ్లీ పాతరోజులు

### ఛార్జీల పెంపు ప్రతిపాదనలను తిరస్కరించండి

### ఇఆర్‌సి బహిరంగ విచారణలో కెటిఆర్ వినతి

**రాజన్నసిరిసిల్ల,(క్రైమ్ మిర్రర్):** కరెంట్ ఛార్జీల పెంపు కారణంగానే తెలంగాణ ఉద్యమం పుట్టిందని కేటీఆర్ గుర్తు చేశారు. ఆనాడు ఛార్జీలు పెంచితేనే కేసీఆర్ ఉద్యమం మొదలుపెట్టారని తెలిపారు. మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే అదే పరిస్థితి తేవటం శోచనీయమని అన్నారు. ఈఆర్సీ ఛైర్మన్ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని.. ఈ ప్రాంత బిడ్డగా తెలంగాణ ప్రయోజనాలకు నష్టం చేకూర్చే ప్రతిపాదనలను తిరస్కరించాలని మిమ్మల్ని కోరుతున్నా అని అన్నారు. విద్యుత్ వ్యాపార వస్తువుగా చూడవద్దని.. రాష్ట్ర ఆర్థిక ప్రగతికి చోదక శక్తిగా భావించాలని కోరారు. విద్యుత్ ఛార్జీల పెంపునకు సంబంధించి ఈఆర్సీ సిరిసిల్లలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. నా నియోజకవర్గంలోని సెస్ అనేది చాలా ప్రతిష్టాత్మక సంస్థ అని కేటీఆర్ తెలిపారు. దేశంలో సహకార రంగంలో ఉన్న చాలా తక్కువ విద్యుత్ సంస్థల్లో సెస్ ఒక్కటి అని చెప్పారు. మా నేతృత్వంలోని ఇక్కడి సెస్ పాలక వర్గం బ్రహ్మాండంగా పనిచేస్తోందని అన్నారు. డిస్కంలతో పోల్చితే మా సెస్ పనితీరు 100 శాతం మెరుగు అని గర్వంగా చెబుతున్నా అని అన్నారు. గతంలో సెస్ ను రాష్ట్ర ప్రభుత్వంలోని సంస్థల్లో కలపాలని ప్రయత్నిస్తే ఇక్కడి ప్రాంత వాసులు వ్యతిరేకించారని గుర్తుచేశారు. వ్యవసాయ విద్యుత్‌ను 5 నుంచి 7.5 హెచ్‌పీకి పెంచాలని.. 7.5 హెచ్‌పీకి సబ్సిడీ ఇవ్వాలని కోరారు.గతంలో ఎన్‌పీసీడీఎల్ సగటు ధర నిర్ణయించేదని.. కానీ ఆ తర్వాత బల్క్ సప్లయ్ టారిఫ్ ఆధారంగా నిర్ణయిస్తోందని..

2లో



## సుందరీకరణకు ఓకే... ఇల్ల కూల్చివేతలకు నో

### పేదల ఇళ్ల జోలికి వస్తే ఖబర్దార్

### మూసీ సుందరీకరణ పేరుతో స్కామ్

సుందరీకరణతో డబ్బులు దండుకునే యత్నం

బిఆర్ఎస్ బాటలోనే రేవంత్ సర్కార్

రాబర్ట్ వాద్రాకు ప్రాజెక్ట్ కట్టబెట్టే యత్నం

మూసీ బాధితులకు మద్దతుగా ధర్నాలో బిజెపి నేతల విమర్శలు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మూసీ సుందరీకరణకుతాము వ్యతిరేకం కాదని,మూసీ పరివాహకంలో పేదలను తరిమివేయడాన్ని మాత్రమే వ్యతిరేకిస్తున్నామని బిజెపి స్పష్టం చేసింది.

2లో



## నగరంలో మరోసారి భారీగా డ్రగ్స్ పట్టివేత

### రూ.25 లక్షలు విలువ చేసే డ్రగ్స్ స్వాధీనం

### బెంగళూరు, గోవా నుంచి మాదకద్రవ్యాల సరఫరా

### నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ వెల్లడి



## భారత్, చైనాల మధ్య కుదిరిన సయోధ్య

### సరిహద్దు వెంబడి బలగాల ఉపసంహరణ

### వెనక్కి వెళుతున్న ఇరు దేశాల బలగాలు

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** భారత్, చైనాల మధ్య వాస్తవాధీన రేఖ వెంబడి గత నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలికేలా ఇటీవల ఇరుదేశాల మధ్య కీలక ఒప్పందం జరిగింది.

2లో

## వైఎస్ అభిమానులకు షర్మిల సంచలన లేఖ



### మూడు పేజీల్లో కుటంబ వ్యవహారాలపై వివరణ

### జగన్ ఆస్తి పంపకాల్లో చేసిన మోసాలపై ఏకరువు

### సొంత పత్రికలో తప్పుడు వార్తలతో లేక రాసానని వెల్లడి

**విజయవాడ, (క్రైమ్ మిర్రర్):** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల.. వైఎస్ఆర్ అభిమానులకు సంచలన లేఖ రాశారు. 3 పేజీల బహిరంగ లేఖ రాసిన ఆమె.. అందులో సంచలన విషయాలు వెల్లడించారు. సాక్షి పేపర్, ఛానెల్‌లో తనపై ప్రసారం చేస్తున్న వార్తలపై స్పష్టతను ఇస్తూ.. ఇవీ వాస్తవాలంటూ కీలక వివరాలను వెల్లడించారు. వైఎస్ అభిమానులకు వాస్తవాలు తెలియజేసే ప్రయత్నంలో భాగంగానే ఈ లేఖ రాసినట్లు పేర్కొన్నారు. 'ఈరోజు పొద్దున సాక్షి పేపర్ చూశాను. సాక్షి మీడియా జగన్ మోహన్ రెడ్డి చేతిలో ఉంది. కాబట్టి ఏదైనా నమ్మించగలరు. అయినా వైఎస్సార్ అభిమానులకు అసలు వాస్తవాలు తెలియజేసే ప్రయత్నం నాది.

2లో

## మంత్రి కొండా సురేఖకు కోర్టు మొట్టికాయ



### ఇకముందు ఇలాంటి వ్యాఖ్యలు చేయొద్దు

### పరువు నష్టం కేసు విచారణ వచ్చే నెల 21కి వాయిదా

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు మొట్టికాయలు వేసింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన రూ.100 కోట్ల పరువునష్టం కేసులో మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై నాంపల్లి కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సురేఖ వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయని మండిపడింది. ఓ బాధ్యత కలిగిన మహిళా మంత్రి ఇలాంటి కామెంట్స్ చేయడం ఆశ్చర్యాన్ని కలిగించిదని వ్యాఖ్యానించింది. అలాంటి వ్యాఖ్యలు సమాజంలో చెడు ప్రభావాన్ని చూపుతాయని తెలిపింది.

2లో

## మంత్రి కొండా సురేఖకు కోర్టు మొట్టికాయ

ఆమె వ్యాఖ్యలను మీడియా, సోషల్ మీడియా, యూట్యూబ్, ఫేస్‌బుక్, గూగుల్ ఎ÷-లాట్‌ఫామ్‌ల నుంచి తొలగించాలని ఆదేశించింది. ఇంకెప్పుడూ కేటీఆర్ గురించి అడ్డగోలు వ్యాఖ్యలు చేయవద్దని స్పష్టం చేసింది. మంత్రి కొండా సురేఖపై భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వేసిన పరువు నష్టం దావాపై సిటీ సివిల్ కోర్టులో విచారణ జరిగింది. కేటీఆర్‌పై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోలను న్యూస్ ఛానళ్లు, యూట్యూబ్, సోషల్ మీడియాలో తొలగించాలని పేర్కొంది. అనంతరం తదుపరి విచారణను కోర్టు వచ్చే నెల 21కి వాయిదా వేసింది. తన పరువుకు భంగం కలిగేలా కొండా సురేఖ వ్యాఖ్యలు చేశారంటూ ఆమెపై రూ.100కోట్లకు కేటీఆర్ దావా వేసిన విషయం తెలిసిందే. గతంలోనూ కొండా సురేఖ ఇలాంటి వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సంఘం ఈ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించింది. అయినప్పటికీ మంత్రి కొండా సురేఖలో ఎలాంటి మార్పు రాలేదు. తన వ్యక్తిత్వ హననం చేసే విధంగా చేసే ఏ ఆరోపణలను సహించేది లేదని ఇప్పటికే కేటీఆర్ స్పష్టం చేశారు. ఇకపై తన గురించి ఇలాంటి వ్యాఖ్యలు చేసే వారికి ఆయన ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు. కేసులో కోర్టు తాజా కామెంట్లతో కేటీఆర్ కు బలం చేకూరినట్లయింది. కొండా సురేఖపై దాఖలుచేసిన పరువునష్టం దావాలో కేటీఆర్ ప్రజాప్రతినిధుల కోర్టులో తన వాంగ్మూలం ఇచ్చిన విషయం తెలిసిందే. మంత్రి మాట్లాడిన మాటలు కొన్ని చెప్పలేని విధంగా ఉన్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. వ్యక్తిగతంగా తనకు, పార్టీ ప్రతిష్ఠకు గండికొట్టాలనే ఉద్దేశంతో అనుచిత వ్యాఖ్యలు చేశారని తెలిపారు. బహిరంగంగా అసభ్య పదజాలాన్ని చదవడం మంచిదికాదని, ఆమె చేసిన వ్యాఖ్యలను పిటిషన్‌లో పేర్కొన్నట్టు విన్నవించారు. కావాలని తనపై నిరాధార ఆరోపణలు చేశారని కేటీఆర్ చెప్పారు. ఆ వ్యాఖ్యలు టీవీ చానళ్ళు, సామాజిక మాధ్యమాలు, డిజిటల్ మీడియాలో ప్రసారం అయ్యాయని, ఆ వార్తా కథనాల ద్వారా సాక్షులుగా ఉన్నవారు తీవ్ర కలత చెందారని తెలిపారు. టీవీల్లో, పత్రికల్లో, సామాజిక మాధ్యమాల్లో, డిజిజల్ మీడియాలో వచ్చిన వార్తాకథనాలకు సంబంధించిన క్లిప్పింగులను ఫిర్యాదు పత్రానికి జోడించినట్టు వివరించారు.

## సిజెఐగా జస్టిస్ ఖన్నా
# 11న ప్రమాణం

ఆయన ఈ నెల 11న బాధ్యతలు చేపడతారు. కేవలంఆరు నెలలు మా÷-తరమే పదవిలో కొనసాగుతారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయమూర్తిగా పనిచేస్తున్న జస్టిస్ ఖన్నా, ప్రస్తుత సిజెఐ చంద్రచూడ్ పదవీ విరమణ తర్వాత నవంబర్ 11న ఆ పదవిని చేపట్టనున్నారు. జస్టిస్ చంద్రచూడ్ ఇప్పటికే జస్టిస్ ఖన్నా పేరును తుదిపరి ప్రధాన న్యాయమూర్తి పదవికి సిఫార్సు చేశారు. ప్రస్తుత న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ 65 ఏళ్ల వయసులో పదవీ విరమణ చేసిన ఒక రోజు తర్వాత, నవంబర్ 11న జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. జస్టిస్ చంద్రచూడ్ నవంబర్ 8, 2022న సీజేఐగా బాధ్యతలు స్వీకరించారు. జస్టిస్ ఖన్నా నియామకానికి ప్రభుత్వ ఆమోదాన్ని ధృవీకరిస్తూ, కేంద్ర న్యాయ శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ ఎక్స్ ద్వారా ఈ విషయాన్ని ప్రకటించారు. జస్టిస్ ఖన్నా 183 రోజులు మాత్రమే సీజేఐ ఉండనున్నారు. అంటే ఆయన కేవలం ఆరు నెలలు మాత్రమే ఈ పదవిలో ఉంటారన్నమాట. అతను మే 13, 2025న పదవీ విరమణ చేయనున్నారు. మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి హన్స్ రాజ్ ఖన్నా మేనల్లుడు జస్టిస్ సంజీవ్ ఖన్నా జబల్‌పూర్ కేసులో ఇచ్చిన తీర్పుతో ఆయన ప్రసిద్ధి చెందాడు.

## ఒడిషాలో తీరం దాటిన దానా తుఫాన్

ఒడిశాలోని బిత్తర్‌కనిక జాతీయ పార్క్, ధమ్రా మధ్య గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ పక్రియ ప్రారంభమైనట్లు వాతావరణ శాఖ పేర్కొంది. శుక్రవారం ఉదయం వరకు ఇది కొనసాగి తుపాన్ బలహీనపడనుంది. తుపాను తీరం దాటే సమయంలో భద్రక్, కేంద్రపార జిల్లాల్లో గంటలకు 120 కి.మీ వేగంతో తీవ్రంగా గాలులు వీచాయి. గాలుల ధాటికి పలుచోట్ల చెట్లు నేలకూలాయి. తుపాన్ ప్రభావంతో ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. విద్యా సంస్థలకు శుక్రవారం సెలవు ప్రకటించాలని అధికారులు రెండు రాష్ట్రాలకు సూచించారు.

## మూసీ పునరుజ్జీవం.. బాపూ ఘాట్ అభివృద్ధి

ప్రపంచం మొత్తం హైదరాబాద్ వైపు చూసేలా నగరంలోని బాపూ ఘాట్ ను అభివృద్ధి చేస్తాం. దేశం మొత్తం మాట్లాడుకుంటున్న సర్దార్ పటేల్ విగ్రహం తరహాలో హైదరాబాద్ లోని బాపూ ఘాట్‌లో మహాత్మా గాంధీజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం అన్నారు. తెలంగాణలో ఫాంహౌస్ పాలిటిక్స్ చేస్తున్నారని, దేశంలో ఎక్కడైనా ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రాకుండా ఉన్నారా..అని ప్రశ్నించారు. 'బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్యాలెస్ పాలిటిక్స్ చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. అధికారం కోల్పోయినా కేసీఆర్ ఇప్పటి వరకూ ఒక్కసారి కూడా ప్రజల తరఫున గొంతుక అసెంబ్లీలో వినిపించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాస్వామ్యంపై మాజీ సీఎం కేసీఆర్ కు నమ్మకం ఉందా..? అని ప్రశ్నించారు.కేసీఆర్ తనని తాను ఓ జమిందార్ గా భావిస్తున్నారు. ఇలాంటి వారిని ప్రజలు ఎక్కువ రోజులు సహించరని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీకి, మాజీ సీఎం కేసీఆర్‌కి తాను ఒకటే మాట చెబుతున్నానని.. నిజంగానే అభివృద్ధి జరగాలని భావిస్తే తనతో మాట్లాడాలన్నారు. ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని రాజకీయాలు చేయాలని, దాంతో అభివృద్ధికి ఏ ఆటంకాలు ఉండవన్నారు. తెలంగాణలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలను కేంద్రం వ్యతిరేకిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు.

## భారత్, చైనాల మధ్య కుదిరిన సయోధ్య

ఇది చర్చలకు ఉన్న బలమని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు. అందుకు అనుగుణంగానే సరిహద్దుల్లో బలగాల ఉపసంహరణ పక్రియ తాజాగా మొదలైంది. తూర్పు లద్దాఖ్ సెక్టార్‌లోని రెండు కీలకప్రాంతాలైన డెమ్చోక్, డెస్పాంగ్ నుంచి రెండు దేశాల బలగాలు వెనక్కి మరలుతున్నట్లు భారత రక్షణశాఖ అధికారులు శుక్రవారం వెల్లడించారు. ఒప్పందం ప్రకారం.. ఈ ప్రాంతంలోని సైనిక సామగ్రి, ఇతర పరికరాలను భారత బలగాలు వెనక్కి తీసుకొస్తున్నట్లు ఆ అధికారులు పేర్కొన్నారు. ఇక్కడి టెంట్లు, తాత్కాలిక నిర్మాణాలను కూడా ఇరుదేశాల బలగాలు తొలగిస్తున్నట్లు వెల్లడించారు. చార్డింగ్ లా పాస్‌కు సమీపంలోని నదికి పశ్చిమదిశగా భారత బలగాలు, తూర్పు దిశగా చైనా బలగాలు వెనక్కివెళ్తున్నట్లు పేర్కొన్నారు. ఈప్రాంతాల్లో సరిహద్దులకు ఇరువైపులా దాదాపు 10-12 తాత్కాలిక నిర్మాణాలు, 12 టెంట్లు ఉన్నట్లు తెలుస్తోంది. బలగాల ఉపసంహరణ పక్రియంతా పూర్తయిన తర్వాత మరో 4-5 రోజుల్లో డెస్పాంగ్, డెమ్చోక్ ప్రాంతాల్లో పెట్రోలింగ్‌ను పునరుద్ధరించనున్నట్లు సమాచారం. వాస్తవాధీన రేఖ వెంబడి గస్తీ పునఃప్రారంభంపై ఇరుదేశాల మధ్య ఇటీవల ఒప్పందం కుదిరింది.

# నగరంలో మరోసారి భారీగా డ్రగ్స్ పట్టివేత



(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** భాగ్యనగరంలో మరోసారి భారీగా డ్రగ్స్ పట్టుబడింది. దాదాపు రూ.25 లక్షలు విలువ చేసే డ్రగ్స్‌ను పోలీసులు పట్టుకున్నారు. అలాగే ఇంటర్నేషనల్ ఫడ్లర్, అంతర్రాష్ట్ర ఫడ్లర్‌ను కూడా పోలీసులు అదుపులోకి తీసుకుంది. రెండు ప్రాంతాల్లో భారీగా డ్రగ్స్‌ను పట్టుకున్నారు. భారీగా డ్రగ్స్ పట్టుబడటంపై శుక్రవారం సీపీ సీపీ ఆనంద్ మీడియాకు వివరాలు వెల్లడించారు. మాదక ద్రవ్యాలపై హైదరాబద్ పోలీసుల పోరు కొనసాగుతుందని సీపీ స్పష్టం చేశారు. గత నెల రోజుల్లో నార్కోటిక్ పని తీరుపై సమీక్ష చేసి బలోపేతం చేశామన్నారు. డ్రగ్స్ ముఠాలను అదుపు చేయాలని ఆదేశాలు ఇచ్చామని.. సింథటిక్ డ్రగ్స్ బెంగళూరు, గోవా నుంచి సరఫరా అవుతాయని... న్యాచురల్ డ్రగ్స్ ఒరిస్సా, ఛత్తీస్గఢ్, ఏపీ నుంచి సరఫరా అవుతున్నాయని వెల్లడించారు. బెంగళూర్‌పై ముందుగా దృష్టి పెట్టామని.. ఇందులో రెండు ముఠాలను హెచ్ న్యూ పట్టుకుందని తెలిపారు. వీళ్ళు అందరూ కూడా ఆఫ్రికా దేశానికి చెందినవారన్నారు. మొదటి గ్యాంగ్ లో సుడాన్ దేశస్థులు ఇద్దరు ఉన్నారని తెలిపారు. అబ్దుల్ రెహమాన్ నగరంలో కీలకంగా ఉంటూ లోకల్‌గా డ్రగ్స్ డెలివరీ బాయ్‌లాగా వ్యవహరిస్తున్నాడన్నారు. 2014 లో హైదరాబాదుకు స్టూడెంట్ వీసాపై వచ్చాడని.. అప్పటి నుంచి నగరానికి వస్తూ పోతూ ఉన్నాడన్నారు. గత రెండు సవత్సరాల క్రితం నగరానికి వచ్చి టోలిచౌకీలో ఉంటున్నాడని తెలిపారు. వీసా గడువు ముగిసిన కూడా టోలిచౌకిలో ఉంటున్నాడన్నారు. బెంగళూర్ నుంచి ఖుర్బా అనే సప్లయర్ డ్రగ్స్ ఆర్డర్ తీసుకుంటాడని.. అతనిపై ఇంకా హోల్ సేల్ సప్లయర్స్ ఉన్నారని.. వారిని కూడా త్వరలో అరెస్టు చేస్తామని చెప్పారు. రొమేనియా, టాంజానియా, కేరళ , నైజీరియాకు చెందిన మెయిన్ సప్లయర్‌లు ఉన్నారని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా బెంగళూరులో ఖుర్బా డ్రగ్స్ ఆర్డర్లు స్వీకరిస్తాడన్నారు. హానిన్ అనే వ్యక్తికి డెలివరీ చేయాల్సిన అడ్రస్ చేరవేస్తాడని.. హనిన్ ఇచ్చిన అడ్రస్‌కు రెహమాన్ వెళ్లి డ్రగ్స్ సరఫరా చేస్తాడన్నారు. ఒకరికొకరు కలుసుకోకుండా డ్రగ్స్ సప్లై చేస్తున్నారన్నారు. ఖుర్బాకు నేర చరిత్ర ఉంది. రెహమాన్ ఆపిల్ ఫోన్ సీజ్ చేశాం.. అందులో చాలా వివరాలు ఉన్నాయి. వినియోగదారుల వివరాలు కూడా వచ్చాయి. వారిని త్వరలో అదుపులోకి తీసుకుంటాం. వారి వద్ద నుంచి సమాచారం సేకరిస్తాం... అవసరం అయితే అరెస్ట్ చేస్తాం అని సీపీ స్పష్టం చేశారు. ఇక రెండవ కేసులో కూడా బెంగళూరుకు సంబంధాలు ఉన్నాయి. ఇమ్రాన్ అనే వ్యక్తి బంజారాహిల్స్ ఉంటాడు. మత్తు పదార్థాలకు చిన్నప్పటి నుంచి అలవాటు పడ్డాడు. ఫిబ్రవరిలో యాష్ ఆయిల్ సరఫరా చేస్తూ పట్టుబడ్డాడు. జైలుకు వెళ్లి ఇటీవల తిరిగి వచ్చాడు.. ఎండీఎంఏ డ్రగ్స్ సప్లై చేస్తూ పెట్టుబడ్డాడు. ఇమ్రాన్ బెంగళూరుకు వెళ్లి ఓ నైజీరియన్‌తో డ్రగ్స్ సేకరిస్తాడు. డెడ్ డ్రాప్ ద్వారా నందకుమర్ అనే వ్యక్తి నుంచి డ్రగ్స్ సేకరిస్తారు. నంద కుమార్‌ను కూడా అరెస్ట్ చేశాం. నైజీరియన్‌తో పాటు నవీన్ అనే కేరళకు చెందిన వ్యక్తి నుంచి కూడా ఇమ్రాన్ డ్రగ్స్ సేకరిస్తాడు . బెంగళూరులో ఉన్న నైజీరియన్‌ను అరెస్టు చేస్తాం. క్యాష్ ఆన్ డెలివరి డెడ్ డ్రాప్ ద్వారా పేమెంట్ తీసుకుని డ్రగ్స్ సరఫరా చేస్తారని సివి ఆనంద్ తెలిపారు. వినియోగదారుల వివరాలు ఉన్నాయి. వారిని కూడా అదుపులో తీసుకుంటాం. వారి ద్వారా మిగతా కన్జ్యూమర్ల వివరాలు కూడా సేకరిస్తాం. నిందితులు డెడ్ డ్రాప్ అండ్ కాంటాక్ట్ లెస్ పద్ధతి ద్వారా డ్రగ్స్ సప్లై చేస్తున్నారు. సోషల్ మీడియా స్నాప్ చాట్ ద్వారా డ్రగ్స్ ఆర్డర్స్ తీసుకుంటున్నారు. డ్రగ్స్ ఆర్డర్స్ ఏ పద్ధతిలో తీసుకున్న మేము గుర్తిస్తాం. మ్యూల్ అకౌంట్ల ద్వారా ఆర్థిక లావాదేవీలు కొనసాగుతున్నట్టు గుర్తించాం. మెయిన్ సప్లయర్లు అందరూ ఫేక్ ఐడెంటీలతో బెంగళూరులో ఉంటున్నారు. ఒరిస్సాలో హ్యాష్ ఆయిల్ తయారు చేస్తున్న ప్రాంతాన్ని గుర్తించాం. ఏపీ పోలీసుల సహకారంతో జాయింట్ ఆపరేషన్ నిర్వహిస్తాం. పట్టుపడ్డ వారిలో సంపన్నుల కుమారులు కూడా ఉన్నారని సీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు. ఒకేసారి పెద్ద మొత్తంలో డబ్బు సంపాదించాలనే అత్యాశతో చాలా మంది డ్రగ్స్‌ను సరఫరా చేస్తూ పోలీసులకు చిక్కుతున్నారు. అనేక సార్లు యువకులు, స్టూడెంట్స్ కూడా డ్రగ్స్ సరఫరా చేస్తూ పట్టుబడిన సందర్భాలు ఎన్నో. విలాసవంతమైన జీవితం గడపాలని, అతి తక్కువ కాలంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే అత్యాశతో యువత ఈ దారిని ఎంచుకున్నట్లు సమాచారం. వారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు కౌన్సిలింగ్ ఇస్తున్నారు. అయితే తాజాగా మరోసారి భాగ్యనగరంలో భారీగా డ్రగ్స్ పట్టుబడింది. లోకల్ పోలీసులతో కలిసి హెచ్ న్యూ పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి భారీగా డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇంటర్నేషనల్ డ్రగ్ ఫెడ్లర్‌తో పాటు అంతర్రాష్ట్ర డ్రగ్ ఫెడ్లర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హుమయూన్‌నగర్, హెచ్ న్యూ పోలీసుల జాయింట్ ఆపరేషన్‌లో భారీగా డ్రగ్స్ పట్టుబడింది. విదేశీ డ్రగ్ పెడ్లర్ నుంచి 50 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. అలాగే కంచన్‌బాగ్ పోలీసులకు మరో అంతర్రాష్ట్ర డ్రగ్ ఫెడ్లర్ చిక్కాడు. అతని వద్ద నుంచి 80 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. దాదాపు 25 లక్షల విలువ చేసే డ్రగ్స్‌ను హైదరాబాద్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# వైఎస్ అభిమానులకు షర్మిల సంచలన లేఖ

అమ్మ వైఎస్ విజయమ్మ, నాన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి గురించి ఒక పుస్తకం రాశారు. అందులో నాన్న గురించి ప్రత్యేకంగా ఒక మాట రాశారు. 'రాజశేఖర్ రెడ్డి గారికి లోకం అంతా ఒకెత్తయితే.. తన బిడ్డ షర్మిల ఒకెత్తు అని రాశారు. నాన్నకు నేనంటే ప్రాణం. నాన్న నన్ను ఎప్పుడూ ఆడపిల్ల కదా అని చిన్న చేసో, తక్కువ చేసో చూడలేదు. నాన్న బతికి ఉన్నన్ని రోజులూ ఒకే మాట అనేవారు. 'నా' నలుగురు గ్రాండ్ చిల్డ్రన్ నాకు సమానం. వైఎస్సార్ బతికి ఉండగా స్థాపించిన అన్ని కుటుంబ వ్యాపారాల్లో నలుగురు గ్రాండ్ చిల్డ్రన్ కూ సమాన వాటా ఉండాలి. రాజశేఖర్ రెడ్డి ఉండగా స్థాపించిన అన్ని వ్యాపారాలు కుటుంబ వ్యాపారాలే. అవి జగన్ మోహన్ రెడ్డి సొంతం కాదు. ఉన్న అన్ని కుటుంబ వ్యాపారాలకు జగన్ 'గార్డియన్' మాత్రమే. అన్ని వ్యాపారాలు నలుగురు చిన్న బిడ్డలకు సమానంగా పంచి పెట్టాల్సిన బాధ్యత ఆయనదే. ఇది రాజశేఖర్ రెడ్డి మ్యాండేట్. వైఎస్సార్ ఈ ఉద్దేశం ఆయన బిడ్డలమైన మాకు, ఆయన భార్యకు, కేవీపీ రామచంద్రరావు, వైవీ సుబ్బారెడ్డి, విజయ సాయిరెడ్డి సహా సన్నిహితులందరికీ స్పష్టంగా తెలుసు. నాన్న బతికి ఉండగా స్థాపించిన అన్ని వ్యాపారాల్లో సరస్వతి, భారతి సిమెంట్స్, సాక్షి మీడియా, క్లాసిక్ రియాలిటీ, యలహంక ప్రాపర్టీ, ఇలాంటివి ఏమైనా.. నలుగురు గ్రాండ్ చిల్డ్రన్ కు సమాన వాటా ఉండాలన్నది వైఎస్ఆర్ మ్యాండేట్. ఒక్క సండూర్ మినహా రాజశేఖర్ రెడ్డి బతికున్నంత వరకు ఏ ఒక్క ఆస్తి పంపకం కూడా జరగలేదు. వైఎస్సార్ హఠాత్తుగా మరణించారు. తర్వాత కూడా ఏ ఆస్తి పంపకాలు జరగలేదు. ఈరోజు వరకు నాకు న్యాయంగా రావాల్సిన ఒక్క ఆస్తి కూడా నా చేతుల్లో లేదు. స్వార్జితం అని జగన్ మోహన్ రెడ్డి చెబుతున్న ఆస్తులన్నీ కుటుంబ ఆస్తులే. రాజశేఖర్ రెడ్డి బతికి ఉన్నప్పుడే ఆస్తులు పంపిణీ చేశారనేది అవాస్తవం. ఈరోజు సాక్షిలో చూపినట్లుగా మా తాతల ఆస్తి చిన్నప్పుడే నా పేరు మీద పెట్టినంత మాత్రాన, అది నాన్న నాకు పంచిన ఆస్తి కాదు. ఇతరులతో ఒక వ్యాపారంలో చిన్న భాగం నా పేరు మీద పెడితే అది ఆస్తి పంచి ఇచ్చినట్లు కాదు. ఆస్తి పంచడం అంటే ఇవిగో ఈ ఆస్తులు.. నీకు ఇక ఇంతే అని మా నాన్న నాకు చెప్పి ఉంటే అది ఆస్తి పంచేయడమంటే..! నేను

జగన్ మోహన్ రెడ్డి ఆస్తుల్లో వాటా అడుగుతున్నాను అనేది హాస్యాస్పదం. ఇవన్నీ కుటుంబ ఆస్తులు కనుక రాజశేఖర్ రెడ్డి నలుగురు చిన్న బిడ్డలకు సమానంగా పంచాలి అనుకున్నారు. కాబట్టే ఈ రోజు వరకు వీటి గురించి మాట్లాడుతున్నాం. నాకంటూ వ్యక్తిగతంగా ఈ ఆస్తులపై మోజు లేదు. వీళ్లు పెట్టిన హింసలకు ఈ ఆస్తులు కావాలనే కోరిక కూడా లేదు. కేవలం నా బిడ్డలకు ఈ ఆస్తులు చెందాలి అనేది రాజశేఖర్ రెడ్డి అభిమతం గనుక.. ఈ రోజు వరకు కూడా అమ్మైనా, నేనైనా తపన పడుతున్నాం. ఇప్పటికీ అమ్మ వెయ్యి సార్లు వీళ్లను అడిగి ఉంటుంది. వందల కొద్దీ లేఖలు రాసి ఉంటుంది. అయినా నా బిడ్డలకు చెందాల్సిన ఆస్తిలో ఒక్కటి కూడా ఇవ్వలేదు. రాజశేఖర్ రెడ్డి చనిపోయిన తర్వాత 10 ఏళ్లు జగన్ ఇబ్బందులు పడితే, అవి నా ఇబ్బందులు అనుకొని.. నా శక్తికి మించిన సాయం చేశాను. తోడబుట్టిన వాడికోసం నా బిడ్డలను సైతం పక్కనపెట్టి ఆయన్ను, ఆయన పార్టీని ఏ స్వార్థం లేకుండా నా భుజాల మీద మోశాను. ఆ 10 ఏళ్లు నా అవసరం ఉంది అనుకున్నారో.. ఏమో.. నన్ను బాగానే చూశారు. పెద్ద కూతురు అన్నారు. రాజశేఖర్ రెడ్డి ఊహించినట్లుగానే గ్రాండ్ చిల్డ్రన్ నలుగురు సమానం అన్నట్లుగానే వ్యవహరించారు. ఆ 10 ఏళ్లలో రూ. 200 కోట్లు ఇచ్చామని చెప్తున్నది ఇందులో భాగంగానే. ఆ 10 ఏళ్లు నా బిడ్డలకు సమాన వాటా ఉందని గుర్తిస్తూ.. కంపెనీలోని డివిడెండ్‌లో సగం వాటా నాకు ఇవ్వడమే ఈ రూ. 200 కోట్లు. వాళ్లు చేసింది ఉపకారం కాదు. ప్రేమతో ఇచ్చింది అంతకంటే కాదు. నాకు సమాన వాటా ఉంది కాబట్టి డివిడెండ్‌లో సగం వాటా ఇచ్చారు. అది కూడా అప్పుగా చూపించమన్నారు. సీఎం కాగానే జగన్ గుర్తుపట్టలేనంతగా మారిపోయారు. నాపై చిన్నచూపే కాదు.. సీఎం కాగానే విడిపోదామని ప్రతిపాదించారు. విడిపోవద్దని అమ్మ, నేను చెప్పాం.

# కరెంటే ఛార్జీలే తెలంగాణ ఉద్యమ పునాది

సర్ ఛార్జీ కూడా అమలు చేస్తున్నారని తెలిపారు. సెస్ ను కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పరిపుష్టమైన సబ్సిడీ ఇస్తూ ఎప్పటికప్పుడు ఆ డబ్బు ప్రభుత్వం నుంచి సంస్థకు వచ్చే విధంగా గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాంత శాసనసభ్యునిగా నేతన్నల సమస్యలు తెలిసిన వ్యక్తిగా మిమ్మల్ని విజ్ఞప్తి చేస్తున్నా అని అన్నారు. తెలంగాణ ఏర్పడిన నాడు మనం తీవ్రమైన విద్యుత్ కొరతతో ఉన్నామని కేటీఆర్ అన్నారు. పారిశ్రామికవేత్తలు పవర్ హాలిడేస్ వద్దని ఇందిరా పార్క్ వద్ద ధర్నాలకు దిగిన పరిస్థితి ఉండేదని.. మరోవైపు రైతులు కరెంట్ లేక తీవ్ర నిరాశలో ఉన్న పరిస్థితి ఉందని గుర్తు చేశారు. సిరిసిల్లలో కూడా పవర్ లూమ్ పరిశ్రమ కరెంట్‌తోనే ముడిపడి ఉందన్నారు. ఇక్కడ కూడా కరెంట్ లేక ఎంతో మంది నేతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు. తెలంగాణ అభివృద్ధికి సంబంధించి ప్రతి మనిషికి విద్యుత్‌తో విడదీయరాని సంబంధం ఉందని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాలు పదేళ్ల పాటు విద్యుత్ సంస్థలకు స్వర్ణయుగంగా మారిందని కేటీఆర్ అన్నారు. కానీ కాంగ్రెస్ వచ్చిన 10 నెలల్లోనే కరెంట్ కోతలు మొదలయ్యాయని తెలిపారు. దానికి తోడు ఇప్పుడు కరెంట్ ఛార్జీల వాతలు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పాలకులకు విజన్ ఉంటే.. సంపద పెంచి పేదలకు పంచాలి.. కానీ.. ప్రజలపై కరెంట్ చార్జీల భారం మోపి.. సంపద పెంచుకోవాలనే ఆలోచన చేయటం దుర్మార్గమని అన్నారు. డిస్కమ్ లంటే డిస్ట్రిబ్యూషన్ సంస్థలే తప్ప ఖజానాకు కంట్రిబ్యూషన్ చేసే కంపెనీలు కాదని సూచించారు. విద్యుత్ అంటే వ్యాపారం కాదు.. రాష్ట్ర ప్రగతిని పరుగులు పెట్టించే రథచక్రమని అన్నారు. విద్యుత్ సంస్థల బలోపేతం కోసం చేసే ఖర్చు భారం కాదని.. అది ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. అదనపు ఆదాయం కోసం.. 18 వేల కోట్ల అదనపు భారం మోపాలన్న కాంగ్రెస్ సర్కారు ఆలోచనే ప్రజా వ్యతిరేకమైనదని విమర్శించారు. విద్యుత్ సంస్థలు ప్రతిపాదించిన చార్జీలను నిర్ద్వంద్వంగా తిరస్కరించాలని కోరారు. వివిధ కారణాలు చెప్పి 963 కోట్లు అప్ ఛార్జీలను ప్రజలపై భారం వేయాలనుకోవటం సరికాదని హితవు పలికారు. ఈ ఆర్థిక సంవత్సరానికి కూడా తక్షణం రూ. 12 వందల కోట్లు పెంచుకోవటంతో పాటు డిస్కంలు చేసిన 9 ప్రతిపాదనలు తిరస్కరించాలని విజ్ఞప్తి చేశారు. కేసీఆర్ అధికారంలో ఉన్నపుడు పదేళ్ల పాటు రాష్ట్ర ప్రజల మీద ఒక్క రూపాయి భారం వేయలేదని కేటీఆర్ గుర్తుచేశారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంట్, మిషన్ భగీరథ లాంటి ప్రాజెక్ట్ ఉచితంగా నీళ్లు ఇచ్చినప్పటికీ ఒక్క రూపాయి భారం వేయలేదని అన్నారు. ఇప్పుడు డిస్కంలు చేసిన ప్రతిపాదన పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరిచేలా ఉందని విమర్శించారు. ఈ ప్రతిపాదనను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. 11కేవీ, 33కేవీ, 220 కేవీ కింద నడిచే పరిశ్రమలకు సంబంధించి అన్నింటిన ఒకే కేటగిరీ లోకి తీసుకురావడం అసంబద్ధమని తెలిపారు. అదానీ ఒక ఫ్యాక్టరీ పెడితే వారికి వర్తించే కేటగిరీనే మా సిరిసిల్లలో సాంచాలు నడిపే పరిశ్రమకు ఉంచాలనుకోవటం హేతుబద్ధమైన నిర్ణయం కాదని అన్నారు. పరిశ్రమలకు సంబంధించి కరెంట్ ను అన్నింటిని ఒకే గాటున కట్టడమంటే సూక్ష్మ చిన్న, మధ్య పరిశ్రమలకు ఉరి వేస్తున్నట్లే అని అన్నారు. ఈ విధమైన కుట్ర చేస్తూ చిన్న పరిశ్రమలకు రాయితీ ఇవ్వకుండా ఉండే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

## పొంగులేటి బాంబుల వ్యాఖ్యలపై కెటిఆర్ స్పందన

### ఎలాంటి బాంబులకైనా భయపడేది లేదని వ్యాఖ్య

**రాజన్నసిరిసిల్ల, (క్రైమ్ మిర్రర్):** పావళికి ముందే బాంబులు పేలుతాయన్న మంత్రి పొంగులేటి వయాఖ్యలపై స్పందించిన కేటీఆర్.. ఎవ్వరూ దీనికి భయపడరని అన్నారు. అయన పై జరిగిన ఈడి రైట్స్ కావచ్చని ఎద్దేవా చేశారు. లేదా సిఎ రేవంత్ రెడ్డి బావమర్దికి సంబంధించిన కేసులు కావన్నారు. ఎం చేస్తారో చేసుకోండని చెప్పారు. ఈ చిట్టి నాయుడు ఏం చేస్తాడని, చిల్లర కేసు పెట్టి జైలుకి పంపిస్తారు కావచ్చు అంతే అన్నారు. నిజమైన బాంబులకే భయపడలేదు, గీ సుతిల్ బాంబులకు భయపడతానా అని చెప్పారు. జగిత్యాల ఎంఎల్ఏ సంజయ్‌పై ఫైయ్యారు. ఆయనో రాజకీయ వ్యభిచారని విమర్శించారు. జగిత్యాలలో కాంగ్రెస్ నాయకులే ఒకరినొకరు చంపుకుంటున్నారని చెప్పారు. ప్రధాని మోదీ నాయకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడిన నేతల అరెస్టులు తప్పవని, త్వరలోనే బాంబులు పేలతాయంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేసిన కౌంటర్ ఇచ్చారు. ఎలాంటి బాంబులకు భయపడేది లేదని తేల్చిచెప్పారు. చంద్రబాబు, వైఎస్ఆర్ వంటి వారితోనే పోరాటం చేశామని.. మిరో లెక్కా అంటూ విరుచుకుపడ్డారు. పొంగులేటి బాంబులు తుస్సే అంటూ మాజీ మంత్రి వ్యాఖ్యలు చేశారు. ఏం పీక్కుంటారో పీక్కోండి.. నీ బాంబులకు భయపడలేదు. కేసులకు భయపడేది లేదు. మేం ఒరిజినల్ బాంబులకే భయపడలేదు. దొంగ కేసులు పెడితే పెట్టుకో. నీ ఈడీ కేసులు, మోడీ కాళ్ళు మొక్కిన బాంబుల గురించి చెప్పు. చంద్రబాబు, వైస్సార్‌తోనే కొట్లాడినం.. ఈ చిట్టి నాయుడు ఓ లెక్కనా. అడ్డమైన కేసులు పెట్టి జైలుకు పంపితే పంపు.. ఆర్ఆర్ టాక్స్‌లపై మేం వచ్చాక లెక్క తెలుస్తాం. సీఎం రేవంత్ బామ్మర్ది, పొంగులేటి బాగోతాలు అన్నీ బయటకు తీస్తాం. చావుకు మేం భయపడం అంటూ కేటీఆర్ స్పష్టం చేశారు. శుక్రవారం సిరిసిల్లలో ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ బహిరంగ విచారణకు ఎమ్మెల్యే కేటీఆర్, ఎమ్మెల్సీ ఎల్. రమణ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.

## అప్పల బాధతో టెక్కీ ఆత్మహత్య

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** అప్పుల బాధతో ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ భవనం పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన గురువారం కోకాపేటలో చోటుచేసుకుంది. నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని తణుకు పట్టణానికి చెందిన నాగ ప్రభాకర్ (27) గచ్చిబౌలిలోని హాస్టల్‌లో ఉంటూ కోకాపేటలోని ఓ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. కొంతకాలంగా అప్పుల్లో కూరుకుపోయి ఇబ్బందులు పడుతున్నాడు. ఈ క్రమంలో కోకాపేటలోని విరూపాక్ష మెన్స్ హాస్టల్ 7వ అంతస్తు పైనుంచి కిందికి దూకి బలవన్మరణానికి పాల్పడ్డాడు. నాగ ప్రభాకర్ కోకాపేటలోని ఈ హాస్టల్ భవనానికి ఎందుకు వచ్చాడో అంతుచిక్కని ప్రశ్నగా మారింది. సికింద్రాబాద్‌లో ఉంటున్న సోదరి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## భద్రాచలం రాములోరిని దర్శించుకున్న గవర్నర్

### ప్రత్యేక పూజల అనంతరం వేదాశీర్వచనం

**భద్రాచలం, (క్రైమ్ మిర్రర్):** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దర్శించుకున్నారు. ప్రధానాలయంలోని ధ్రువమూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత ఆలయానికి అనుబంధంగా ఉన్న ఆంజనేయస్వామి, లక్ష్మీ తాయారు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అర్చకులు ఆయనకు వేదాశీర్వచనం పలికారు. గవర్నర్‌కు స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను ఆలయ ఈవో రమాదేవి అందజేశారు. అంతకుముందు గవర్నర్‌కు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్ స్వాగతం పలికారు. గవర్నర్‌తో పాటు మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు స్వామివారిని దర్శించుకున్నారు.

## సోమశిల నుంచి శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణం

### నేటినుంచి అందుబాటులోకి విహార యాత్ర

**నాగర్‌కర్నూలు, (క్రైమ్ మిర్రర్):** నల్లమల అటవీ ప్రాంతం, కొండకోనల మధ్య కృష్ణా నదిలో విహారానికి రాష్ట్ర పర్యాటకశాఖ సిద్ధమైంది. మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు ఈ నెల 26 నుంచి నాగర్‌కర్నూల్ జిల్లా సోమశిల నుంచి శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణాన్ని అందుబాటులోకి తీసుకురానుంది. కొల్లాపూర్ మండలం సోమశిల తీరంలో ఒకేసారి 120 మంది ప్రయాణించేలా డబుల్ డెక్కర్ తరహాలో ఏసీ లాంచీని ఏర్పాటు చేశారు. కృష్ణా నదిలో సోమశిల నుంచి శ్రీశైలం వరకు (120 కి.మీ) 7 గంటలపాటు లాంచీ ప్రయాణం ఉంటుంది. ఈ లాంచీ ప్రయాణానికి పెద్దలకు రూ.2 వేలు, పిల్లలకు రూ.1,600 టికెట్ ధర నిర్ణయించినట్లు సోమశిల లాంచీ ఇన్‌ఛార్జి శివకృష్ణ తెలిపారు.

## ఎనుమాముల మార్కెట్లో పత్తి రైతుల ఆందోళన

**వరంగల్, (క్రైమ్ మిర్రర్):** వరంగల్ జిల్లాలో పత్తి రైతులు ఆందోళన బాటపట్టారు. ఆరుగాలం శ్రమించి పంటలు గిట్టుబాటు ధరలు కల్పించడంలేదని కడుపు మండిన రైతన్నలు ఉద్యమ బాట పట్టారు. పత్తి ధర తగ్గించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసన చేపట్టారు. వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో పత్తి ధర తగ్గిందని రైతులు ఆందోళనకు దిగారు. మార్కెట్‌లోని ఖరీదుదారులు పత్తికి తక్కువ ధర నిర్ణయిస్తున్నారని ఆరోపిస్తున్నారు. దీంతో మార్కెట్‌లో పత్తి కొనుగోళ్లు నిలిచిపోయాయి. మార్కెట్ కార్యదర్శి నిర్మల రైతు సంఘాల ప్రతినిధులు, ఖరీదుదారులతో చర్చలు జరుపుతున్నారు.

బీరు బాటిల్‌లో బల్లి అవశేషాలు

## సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వ్యక్తి

**వికారాబాద్, (క్రైమ్ మిర్రర్):** పార్టీ చేసుకుందామని పెద్ద ఎత్తున బీర్లు కొనుగోలు చేసిన ఓ వ్యక్తికి చేదు అనుభవం ఎదురైంది. బడ్‌వైజర్ బీరు తాగుదామని ఓపెన్ చేయబోయిన వ్యక్తికి అందులో బల్లి అవశేషాలు కనిపించాయి. దీంతో షాకైన వ్యక్తి.. బాటిల్‌ను ఓపెన్ చేయకుండానే తీసుకెళ్లి తనకు మందు అమ్మిన వైన్ షాపు యజమాని ముందుంచాడు. కానీ తనకేమీ సంబంధం లేదని దబాయించడంతో సదరు వ్యక్తి వీడియో తీసి సోషల్‌మీడియాలో పోస్టు చేశాడు. వికారాబాద్ జిల్లా ధారూర్ మండలం కేరెల్లి గ్రామానికి చెందిన లక్ష్మీకాంత్ రెడ్డి, అనంతయ్య ఇద్దరూ పార్టీ చేసుకోవడానికి రూ.4వేల విలువైన మద్యాన్ని కొనుగోలు చేశారు. మండల కేంద్రంలోని ఓ వైన్ షాపు నుంచి బీర్లతో పాటు వివిధ బ్రాండ్లకు చెందిన మందును తీసుకున్నారు. తీరా పార్టీ చేసుకుందామని బీరు బాటిల్ ఓపెన్ చేయబోతే అందులో ఏదో తేడాగా కనిపించింది. అదేంటని క్షుణ్ణంగా పరిశీలించగా అతని దిమ్మతిరిగిపోయింది. బడ్‌వైజర్ బీరు బాటిల్లో చనిపోయిన బల్లి అవశేషాలు కనిపించాయి.

# సిరిసిల్లనేతకు ఉరేయవద్దు

**పవర్‌లూమ్‌కు ఛార్జీలు పెంచవద్దు**

**పెద్ద పరిశ్రమలగాటన చేనేతను చేర్చవద్దు**

**ఇఆర్‌సి విచారణలో స్పష్టంచేసిన కెటిఆర్**

**రాజన్నసిరిసిల్ల, (క్రైమ్ మిర్రర్):** సిరిసిల్లలో నేతన్నల పరిస్థితి ఆగమ్య గోచరంగా ఉందని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పదేళ్లు బతుకమ్మ చీరలు, స్కూల్ యూనిఫాం వంటి ఆర్డర్ ఇక్కడి నేతన్నలకు ఇచ్చామని గుర్తుచేశారు. వర్కర్ టూ ఓనర్ పథకం కోసం దాదాపు రూ. 400 కోట్లు ఖర్చు చేశామని.. అప్పెరల్, టెక్స్ టైల్ పార్క్ లను బలోపేతం చేశామని.. మరమగ్గాలను మోడ్రనైజేషన్ చేశామని తెలిపారు. గత పదేళ్లలో సిరిసిల్లలో ఆత్మహత్యలు ఆగిపోయాయని.. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే 10 మందికి పైగా నేతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిరిసిల్లలో 10 హెచ్ పీ ల వరకు మాత్రమే సబ్సిడీ ఉందని.. దాన్ని 30 హెచ్ పీ వరకు పెంచాలని కోరారు. సిరిసిల్లను మరో తిరుపూర్ చేయాలని కేసీఆర్ ప్రభుత్వం ప్రయత్నం చేసిందని చెప్పారు. కానీ ఇప్పుడున్న ప్రభుత్వం బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వటం లేదని అన్నారు. వారికి ఆర్డర్లు వచ్చే విధంగా ప్రభుత్వాన్ని కోరాలని ఈఆర్సీ ఛైర్మన్‌ను విజ్ఞప్తి చేశారు. మానవీయ కోణంలో ఆలోచించి ఇక్కడ ఉన్న 10 హెచ్ పీ సబ్సిడీని 30 హెచ్ పీ ల పెంచాలని కోరారు. మొత్తంగా ప్రజలపై 18 వేల కోట్ల భారాన్ని మోపాలని చేస్తున్న ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు. అదే విధంగా డిస్కంల ప్రతిపాదనలను తిరస్కరించాలని ఈఆర్సీకి విజ్ఞప్తి చేశారు. సెస్‌ను బలోపేతం చేసేందుకు రాష్ట్ర




ప్రభుత్వానికి మీ తరఫున సూచనలు చేయాలని విజ్ఞప్తి చేశారు. విద్యుత్ ఛార్జీల పెంపునకు సంబంధించి బహిరంగ విచారణను మా సిరిసిల్లలో నిర్వహించినందుకు ఈఆర్సీ ఛైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఒక్క సెస్ పరిధిలోనే తీసుకుంటే లక్షా 20 వేలకు పైగా కనెక్షన్లు ఉంటే 75 వేల కనెక్షన్ల వరకు ఎండకాలంలో 300 యూనిట్లకు పైగా వాడుతున్నారని కేటీఆర్ తెలిపారు. కరెంట్ వినియోగమనేది గతంతో పోల్చితే చాలా వరకు పెరిగిందని పేర్కొన్నారు. గత పదేండ్లు స్వర్ణయుగంలా నడిచిందని, ఈ పది నెలల నుంచి దినమొక యుగంలా ఉందని చెప్పారు. తమ హయాంలో రైతులపై రూపాయి భారం పడలేదని తెలిపారు. అన్నదాతలకు ఉచితంగా విద్యుత్ అందించామని వెల్లడించారు. ప్రజలపై కరెంటు భారం మోపడం సరికాదన్నారు. సిరిసిల్ల నేతన్నలను ప్రభుత్వం ఆదుకోవాలని చెప్పారు. అన్నిరకాల పరిశ్రమలకు ఇచ్చే విద్యుత్‌ను ఒకే గాటున కట్టడం కరికాదని చెప్పారు. చార్జీల పెంపుతో కుటీర పరిశ్రమలపై భారం పడుతుందన్నారు. రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు దెబ్బతింటున్నాయని తెలిపారు. ఉచిత విద్యుత్ పేరుతో ఉన్న విద్యుత్‌ను ఊడగొట్టేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చార్జీల పెంపును అడ్డుకుంటామని, ప్రజా పోరాటానికి వెనుకాడమన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాల నడ్డి విరిచేందుకు ప్రభుత్వం యత్నిస్తున్నదని విమర్శించారు. అదానీ, అంబానీలకు.. సిరిసిల్ల నేతన్నలకు ఒకే కేటగిరి ఎలా ఇస్తారని ప్రశ్నించారు.

# హైదరాబాద్‌లో పోలీస్ కుటుంబాల ఆందోళన

**సచివాలయం ముందు ధర్నాకు యత్నం**

**ఏక్ పోలీస్-ఏక్ స్టేట్' విధానాన్ని అమలు చేయాలి**

**అడ్డుకుని పంపించేసిన పోలీసులు**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** పోలీస్ కానిస్టేబుల్ భార్యల ముట్టడితో సచివాలయం వద్ద ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. 'ఏక్ పోలీస్ ఏక్ స్టేట్' విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పోలీసు కానిస్టేబుల్ భార్యలు శుక్రవారం నాడు సచివాలయం ముట్టడికి యత్నించారు. 'ఏక్ పోలీస్-ఏక్ స్టేట్' విధానాన్ని అమలు చేసి తమ భర్తలకు ఒక దగ్గర డ్యూటీ చేసే అవకాశం కల్పించాలని కానిస్టేబుళ్ల భార్యలు డిమాండ్ చేశారు. అది అమలు అయ్యే వరకు మెస్ తీసివేసి ఒకే దగ్గర 3 నుంచి 5 సంవత్సరాలు పోస్టింగ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రిక్రూట్‌మెంట్ విధానంలో ప్రత్యేక బలగాలుగా కొంతమంది ఉద్యోగులను తీసుకుంటారని, బెటాలియన్ల ఉద్యోగాలు చేయడం వల్ల తాము కుటుంబాలకు దూరమవుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. కానిస్టేబుల్స్ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున సెక్రటేరియట్ వద్దకు చేరుకోవడంతో టెన్షన్ వాతావరణం నెలకొంది.గత కొన్నిరోజులుగా జిల్లాల్లో కొనసాగుతున్న బెటాలియన్ పోలీస్ కుటుంబాల ఆందోళనలు హైదరాబాద్‌కు వ్యాపించాయి. బెటాలియన్ పోలీస్ కుంటుంబాల సభ్యులు సచివాలయ ముట్టడికి యత్నించారు. సెక్రటేరియట్ ముందు బెటాలియన్ కానిస్టేబుళ్ల భార్యలు, కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. ఒకే దగ్గర విధులు నిర్వర్తించేలా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మొండి వైఖరితో ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. ఏక్ పోలీస్ హామీ ఏమైందని ప్రభుత్వాన్ని నిలదీశారు. తమ కుటుంబ సభ్యుల బాధలను అర్థం చేసుకోవాలన్నారు. కాగా, వారిని అడ్డుకున్న పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అందరి పోలీసుల్లాగే తమ భర్తలు కూడా పరీక్షలు రాసి, ఫిజికల్ టెస్టుల్లో పాసై, 9 నెలలు కఠోర శిక్షణ తీసుకున్నవారేగా? వాళ్లకెందుకు మిగతా సివిల్, ఏఆర్ పోలీసుల్లాగా ఒకే చోట డ్యూటీలు వేయరు? వాళ్లను కట్టుకున్న పాపానికి మేమేం తప్పు చేశాం? అంటూ బాధిత బెటాలియన్ కానిస్టేబుళ్ల భార్యలు ప్రభుత్వాన్ని నిలదీసారు. 'మా భర్తలు ఏడాదికి మూడు జిల్లాలు తిరగాల్సి వస్తుంది. మేము ఎక్కడ ఉండాలి? మా బిడ్డలు ఎక్కడ చదువుకోవాలి? చేసేది పోలీసు ఉద్యోగమైనా ఈ తిరుగుడేంది?' అని ప్రశ్నించారు. పోలీసు ఉద్యోగం చేస్తున్న తమ భర్తలను తోటి పోలీసులే జీతగాండ్లలాగా చూస్తున్నారని.. పొద్దున్నే పలుగు, పారలతో గడ్డి పీకిస్తున్నారని కన్నీటి పర్యంతమయ్యారు. రాష్ట్రంలో సివిల్, ఏఆర్ పోలీసుల మాదిరిగానే బెటాలియన్ పోలీసులకు వారు కోరుకున్న జిల్లాలో కనీసం 3-5 ఏండ్లు ఒకే చోట పనిచేసే వెసులుబాటు కల్పించాలని ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. దీని వల్ల పిల్లల చదువులకు అంతరాయం లేకుండా ఉంటుందని, ఉద్యోగభారం తగ్గుతుందని చెబుతున్నారు. గతంలో టీజీఎస్పీ బెటాలియన్లలో పనిచేసే సిబ్బందికి 15 రోజులు డ్యూటీ ఉంటే ఎక్కడో మారుమూల స్టేషన్ నుంచి ఇంటి ప్రయాణానికి ఒకరోజు కేటాయించినా 3 రోజులు కుటుంబంతో గడిపే అవకాశం ఉండేది.

## ఆరోగ్య సమస్యలుంటే నడక మార్గంలో రావద్దు

**గుండె సంబంధిత వ్యాధులుంటే జాగ్రత్త**

**నడక మార్గ భక్తులకు టిటిడి ముందస్తు హెచ్చరిక**

తిరుపతి,అక్టోబర్25(ఆర్ఎన్ఎ): తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనానికి ప్రతీరోజూ వేలాది మంది భక్తులు తరలివస్తుంటారు. శ్రీవారిని నడకమార్గంలో వెళ్లి దర్శించుకునే భక్తుల సంఖ్య కూడా పెద్ద సంఖ్యలో ఉంటుంది. అయితే గుండె సంబంధిత సమస్యలు, పలు అనారోగ్య సమస్యలు ఉన్న వారు నడకమార్గంలో వెళ్లడం వల్ల ఎన్నో ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఇలాంటి వారి కోసమే టిటిడి కీలక సూచనలు చేసింది. 60 ఏళ్లు దాటిన వృద్ధులు, మధుమేహం, అధిక రక్తపోటు, ఉబ్బసం, మూర్ఛ, కీళ్ల వ్యాధులు ఉన్న భక్తులు తిరుమలకు కాలినడకన రావడం మంచిది కాదు. ఊబకాయంతో బాధపడుతున్న భక్తులు, గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారు తిరుమల కొండకు నడక దారిన రావడం శ్రేయస్కరం కాదు. తిరుమల కొండ సముద్ర మట్టానికి చాలా ఎత్తులో ఉండటం కారణంగా ఆక్సిజన్ స్థాయి తక్కువగా ఉంటుంది. కాలినడకన రావడం చాలా ఒత్తిడితో కూడుకున్నది.. కాబట్టి గుండె సంబంధిత వ్యాధులు, ఉబ్బస వ్యాధిని తీవ్రతరం చేసే అవకాశం ఉంది.. కనుక భక్తులు తదనగుణంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న భక్తులు వారి రోజువారి మందులు వెంట తెచ్చుకోవడం ద్వారా సమస్యలను నివారించవచ్చు.

# సుందరీకరణకు ఓకే...ఇల్లు కూల్చివేతలకు నో

(మొదటి పేజీ తరువాయి)

మూసీ ప్రాజెక్ట్‌కు లక్షన్నర కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ప్రాజెక్టును వ్యతిరేకిస్తున్న వారు మూడు నెలల పాటు మూసీ పరివాహక ప్రాంతాల్లో నివాసం ఉంటే ప్రాజెక్టును విరమించుకుంటానంటూ ముఖ్యమంత్రి రేవంత్

చేసిన సవాల్‌ను స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నాం.. మూసీ పరివాహక ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజల కోసం వారి ఇళ్లలో నివాసం ఉండేందుకు మేము సిద్ధం అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 10 నెలలు పూర్తి కావస్తోందని.. నిరుపేదలకు ఇచ్చేందుకు ఏ ఇంటికి రేవంత్ సర్కార్ శంకుస్థాపన చేయలేదని, భూమి పూజ చేయలేదని విమర్శించారు. కొత్తగా ఇవ్వకపోగా ఏండ్లుగా నివసిస్తున్న నిరుపేదల ఇండ్లను కూలుస్తోందని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయని.. ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలను గారడీలుగా మార్చి మసిపూసి మారేడుకాయ చేశారన్నారు. ప్రజలను సోనియా, రాహుల్, రేవంత్ మభ్యపెట్టారని విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు వాళ్ళు కూడా కార్పొరేషన్ ఏర్పాటు




చేశారని.. ప్రజల ఇండ్లకు మార్కింగ్ వేసి ప్రజలను భయపెట్టారని తెలిపారు. కేసీఆర్ దారిలోనే రేవంత్ వెళ్తున్నారని ఆరోపించారు. మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని.. కానీ పేదల ఇండ్లను కూలిస్తే మాత్రం ఊరుకోబోమని హెచ్చరించారు. మూసీకి ఇరువైపులా రిటైనింగ్ వాల్ సుందరీకరణ చేసుకోవాలన్నారు. మూసీ బాధితులు ఎవరైనా కాంగ్రెస్ ప్రభుత్వానికి, రేవంత్‌కు మూసీ పక్కన ఉండలేక పోతున్నామని చెప్పారా.. మా ఇండ్లు కూల్చమన్నారా. రేవంత్‌కు కలపడినట్టు ఉంది. అయితే ఆ కల లక్షన్నర కోట్లపైన అయి ఉండొచ్చు.. కానీ పేద ప్రజలకు మంచి చేయాలనేది మాత్రం కాదు అంటూ వ్యాఖ్యలు చేశారు. మూసీ బాధితులకు అండగా బీజేపీ ఉంటుందని స్పష్టం చేశారు. వారికోసం అవసరమైతే చంచల్ గూడ జైలుకు అయినా, చర్లపల్లి జైలుకు అయినా వెళ్లేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. రేవంత్ పోలీసులతో వస్తాడా? ఎలా వస్తాడో కానీ బస్తీల్లోకి రావాలి. ఆయన్ను ప్రజలు ఏమనకుండా మేము రక్షణగా ఉంటాం.. సెక్యూరిటీ విషయంలో ఆయనకు చింత అక్కర్లేదు. డ్రైనేజీ సిస్టం లేకుండా మూసీ సుందరీకరణ ఎలా సాధ్యం. రేవంత్‌కు పేదలకు కనీస సౌకర్యాలు అందించడం ముఖ్యమా.. మూసీ సుందరీకరణ అవసరమో తేల్చుకోవాలి. వాస్తవానికి మాకు రెండూ ముఖ్యమే.. కానీ ముందు పేదలకు మౌలిక సదుపాయాలు కల్పించి తర్వాత సుందరీకరణ చేసేవాళ్ళం. కాంగ్రెస్ ప్రభుత్వానికి దిశ, దశ లేదు. ఎలా ఆర్థిక వనరులు సమకూర్చుకుంటారో కూడా తెలియడం లేదు. ఒక బస్తీలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దాష్టికానికి ఓ వ్యక్తి గుండెపోటుతో చనిపోయారని తెలిసింది.

# బ్యారేజీల్లో 2019 నుంచే సమస్యలు

**కాఫర్ డ్యాం నీటమునగడంతో ఎత్తు పెంచాం**

**డిజైన్ల మార్పుతో అంచనా వ్యయం పెరిగింది**

**కాళేశ్వరం కమిషన్ ఎదుట ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు**

**మాటలకు, అఫిడవిట్ కు పొంతనలేదని కమిషన్ ఆగ్రహం**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో 2019 నుంచే సమస్యలు వచ్చాయని ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు కాళేశ్వరం కమిషన్ కు తెలిపారు. ఇవాళ రెండో రోజు విచారణకు హాజరైన ఆయన పలు కీలక విషయాలను కమిషన్ కు తెలిపారు. మొదట నిర్మించిన కాఫర్ డ్యాం వరదలో మునిగిపోవడంతో ఎత్తు పెంచాల్సి వచ్చిందని చెప్పారు. డిజైన్ల ఖరారులో ఆలస్యం, మార్పుల కారణంగా అంచనా వ్యయం పెరిగిందని కమిషన్‌కు వివరించారు. డిజైన్‌లో మార్పులతో అంచనా వ్యయం అంత భారీగా పెరుగుతుందా? అంటూ కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసిందని తెలుస్తోంది. కాళేశ్వరానికి ముందు ప్రాణహిత - చేవెళ్ల కోసం రూ.14వేల కోట్లకు పైగా విలువైన పనులు చేశారని, అందులో రూ.750 కోట్ల విలువైన పనులు ఫలితం లేకుండా పోయాయని వెంకటేశ్వర్లు తెలిపారు. సవరించిన అంచనా వ్యయాన్ని అప్పటి నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శిఆమోదించారని చెప్పారు. మేడిగడ్డ విషయంలో సబ్ స్టాన్షియల్ సర్టిఫికెట్, మిగతా రెండు బ్యారేజీలకు పూర్తి సర్టిఫికెట్ ఇచ్చామని వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక అంశాలు, భూసేకరణ వల్లే బ్యారేజీల పనుల్లో ఆలస్యం అయినట్లు వివరించారు. అఫిడవిట్‌లో ఇచ్చిన సమాచారానికి, చెబుతున్న సమాధానాలకు పొంతన లేదని కమిషన్ మరోమారు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. మూడు బ్యారేజీలకు సంబంధించి స్పష్టంగా సమాధానాలు ఇవ్వాలని ఆదేశించింది. కొన్ని ప్రశ్నలకు సమాధానాలు, వాటికి ఆధారాలను సోమవారం సమర్పిస్తానని వెంకటేశ్వర్లు తెలుపడంతో కమిషన్ ఆమోదించింది.

# గంగారెడ్డి హత్య కేసులో నిందితుడికి రిమాండ్

## పాతకక్షలే కారణమన్న జిల్లా ఎస్పీ

**జగిత్యాల, (క్రైమ్ మిర్రర్):** సంచలనం సృష్టించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అనుచరుడు, కాంగ్రెస్ నేత గంగారెడ్డి హత్య కేసులో నిందితుడు సంతోష్ను÷- పోలీసులు అరెస్ట్ చేశారు. జగిత్యాలలో కాకరేపిన ఈ మర్డర్ కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పర్చినట్లు ఎస్పీ అశోక్ కుమార్ వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం మీడియాకు ప్రకటన విడుదల చేశారు. ఇందులో పలు కీలక విషయాలు వెల్లడించారు. పాత కక్షలు, భూతగాదాల నేపథ్యంలోనే ఈ హత్య జరిగినట్లు ఎస్పీ స్పష్టం చేశారు. 22న ఉదయం అద్దెకు తెచ్చిన కారుతో బండిమీద వెళుతున్న గంగారెడ్డిని ఢీ కొట్టి, ఆ తర్వాత కత్తితో విచక్షణ రహితంగా పొడిచి సంతోష్ చంపేశాడని పేర్కొన్నారు. నిందితుని ఆనవాళ్లు సీసీ కెమెరాల్లో గుర్తించడంతో పాటు స్థానికుల సాక్ష్యం ఆధారంగా సంతోష్‌ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. సంతోష్ కుటుంబానికి, వారి బంధువుతో కొద్దిరోజులుగా భూ వివాదాలు ఉన్నాయని.. ఈ వివాదంలో సంతోష్‌కు వ్యతిరేకంగా బంధువులకు మద్దతుగా గంగారెడ్డి ఉన్నాడని.. దీనితో గంగారెడ్డిపై సంతోష్ కక్ష పెంచుకున్నాడన్నారు. గతంలో సంతోష్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు కాగా ఈనెల 25 నుంచి అది కోర్టులో హియరింగ్‌కు రానుందని.. ఈ కేసు వెనక కూడా గంగారెడ్డి ఉన్నాడని భావించి అతనితో కాంప్రమైజ్ కోసం కొద్ది రోజుల క్రితం సంతోష్ చర్చలు జరిపారని వివరించారు. ఈ విషయంలో సంతోష్ విజ్ఞప్తిని గంగారెడ్డి తిరస్కరించడంతో పాటు తిట్టాడని.. దీంతో గంగారెడ్డిని ఎలాగైనా చంపాలని నిర్ణయించుకుని సంతోష్ మర్డర్ ఎ÷-లాన్ చేసినట్లు తెలిపారు. హత్యకు అనువైన సమయం కోసం ఎదురుచూస్తూ వచ్చిన సంతోష్.. ఈనెల 22న ఉదయం హత్య చేశాడని వెల్లడించారు.

# యుద్ధ ప్రాతిపదికన మెట్రో విస్తరణ పనులు

## హైదరాబాద్‌ను ఉత్తమంగా నిలబెట్టే ప్రయత్నం: ఉత్తమ్



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** యుద్ధ ప్రాతిపదికన మెట్రో విస్తరణ పనులు చేపడుతున్నట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. తాను హైదరాబాద్‌లోనే పుట్టి పెరిగారని.. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి నగరాల్లో ఒకటిగా నిలపడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. నరెడ్కో ప్రాపర్టీ షోకు మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రగతిలో నరెడ్కో ఒక భాగం. మా ప్రభుత్వం నరెడ్కోకు అండగా ఉంటుంది. గతంలో ఉన్న అనుమతులను మా ప్రభుత్వం రద్దు చేయదు. క్రెడాయ్, ట్రెడ్కో, నరెడ్కో కలిసి ఒక కమిటీ ఏర్పాటు చేయండి. నెలకు ఒకసారైనా మీతో మాట్లాడి మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఓఆర్ఆర్ నిర్మించింది. ఇప్పుడు ఆర్ఆర్ఆర్ నిర్మిస్తున్నాం. యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడతున్నాం. ప్రపంచ స్థాయి స్కిల్ వర్సిటీ, స్పోర్ట్స్ వర్సిటీ తీసుకొస్తున్నాం. నగరంలో మౌలికసదుపాయాల కల్పన కోసం రూ.10వేల కోట్లు కేటాయించాం. మా ప్రభుత్వం వ్యాపార రంగానికి అండగా ఉంటుంది. మాది ప్రజాస్వామ్య ప్రభుత్వం. గత ప్రభుత్వాల మాదిరి కాదని ఉత్తమ్ అన్నారు.

**ప్రభుత్వాలు రైతులను ఆదుకోవడం వదిలేసి కేవలం ఉచిత పథకాలతో వారిని బుట్టలో వేసుకునే ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయి. సమగ్ర వ్యవసాయ విధానాలు రూపొందించడంలో పాలకులు ఎప్పటి కప్పుడు విఫలం అవుతూనే ఉన్నారు. ఇలా ఎన్నాళ్లు చేసిన ప్రయోజనం శూన్యమని తేలింది. రైతుబంధు, రైతు రుణమాఫీ అన్నది కేవలంతాతాకాలిక లేపనం తప్ప మరోటి కాదు. ఇలా చేస్తూ పోతే ఖజానా గుల్లవ్వడం తప్ప రైతులు బాగు పడరు.**




# సమగ్ర వ్యవసాయ విధానమే శరణ్యం!

ఉచితవిద్యుత్, రైతుబంధు ద్వారా పంట పెట్టుబడి, సాగునీటి సౌకర్యాలు కల్పిస్తున్నా రైతులు అప్పుల్లో కూరుకుపోతున్నారు. పంటల కోసం తెగ అప్పులు చేసి, ఆ తరవాత తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

అలా బాగుపడివుంటే ఈ పాటికి రాజులయ్యేవారు. అలా కాకుండా నిపుణులతో చర్చించి వారి సమస్యలను ఎజెండా చేసుకుని ముందుకు సాగాలి. నిజానికి రైతులకు కావాల్సింది ఇలాంటి తాయిలాలు కావని గుర్తించాలి. ముందుగా సాగునీట సమస్యను పరిష్కరించాలి. నీరు అందుబాటులో లేకుంటే కమ్యూనిటీ బోర్ల ద్వారా నీటిని అందించాలి. చెరువులు, కుంటలను బాగు చేయాలి. కాలువలను మరమ్మత్తులు చేయాలి. నదుల నుంచి నీరు చెరువుల్లోకి వచ్చేలా చేయాలి. చిన్ననీటి వనరులను అభివృద్ధి చేయాలి. ఇకపోతే ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలి. ఏ పంటలు వేయాలో..ఏ భూమిలో ఏ పంటలు పండిస్తే మంచిదో ముందే తెలియచేయాలి. రైతులను కమిటీలుగా ఏర్పాటు చేసి వారు సమిష్టి వ్యవసాయం దిశగా అడుగులు వేసేలా చేయాలి. వారు వేసే పంటలను సకాలంలో మద్దతు ధరలు చెల్లించి కొనుగోలు చేయాలి. లేదా అందుకు తగ్గట్లుగా మార్కెట్‌ను కల్పించాలి. పంటలకు అవసరమైన రుణాలను తక్కువ వడ్డీలకు లేదా వడ్‌ఈలేని రుణాలను అందించాలి. ఉచిత కరెంట్‌ను కూడా అవసరమైన మేరకు మాత్రమే వినియోగించేలా నియంత్రణ చేయాలి. ప్రకృతి వైపరీత్యాల సమయంలో నష్టపోయిన పంటలకు వెంటనే పరిహారం అందించేలా బీమా సదుపాయం కల్పించాలి. ఇవన్నీచేయడం ద్వారా రైతులను ఆదుకోవచ్చు. అభివృద్ధి చేయవచ్చు. ఇప్పుడు వ్యవసాయానికి చేస్తున్న ఖర్చులను విభజిస్తే ఇవన్నీ సాకారం అవుతాయి. అలాగే పంటలు పండించే రైతులకు దీని ద్వారా నేరుగా మేలు జరుగుతుంది. పంటలు వేయని, పండిచని రైతులకు ఇవన్నీ వర్తించకుండా చూడాలి. నిజమైన రైతులకు ప్రయోజాలను కల్పించిన వారం అవుతాం. కానీ ఓటు బ్యాంక్‌కు అలవాటు పడ్డ పాలకులు, ఎంతసేపు రైతుబంధు, రుణమాఫీ అంటూ గోల చేస్తున్నారు.

రాష్ట్రంలో ఆత్మహత్యకు పాల్పడిన ఒక్కో రైతుకు సగటున రూ.3 నుంచి రూ. నాలుగున్నర లక్షల అప్పు, 5 ఎకరాల్లోపు భూములు ఉన్నట్లు గుర్తించారు. ఆత్మహత్య చేసుకున్న రైతుల్లో 92శాతం మంది కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్‌బీమా యోజనలో చేరలేదని తెలుస్తోంది. 47శాతం మంది రైతులు ఆత్మహత్యలు అప్పుల వల్లనే చేసుకుంటున్నట్లు ఎన్ఐఆర్‌డీపీఆర్ గుర్తించింది. రైతుల ఆదాయం తగ్గిపోయిందని, వేలల్లో ఆదాయం ఉంటే లక్షల్లో అప్పులు ఉండడం వల్లనే ఒత్తిడిలు భరించలేక అప్పుల పాలవుతున్నట్లు సర్వేలు చెబుతున్నాయి. అప్పులు ఇచ్చిన వారి ఒత్తిడి భరించలేక ఆత్మహత్యలు జరుగు తున్నట్లు నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీరాజ్ గుర్తించింది. నవంబర్, ఏప్రిల్, మే నెలల్లో ఆత్మహత్యలు జరుగుతున్నాయి. రుణ మాఫీలు సరిగా జరగకపోవడం, దీనిపై సరైన నిర్ణయం లేకపోవడం వల్ల రైతుల్లో తీవ్రమైన అసంతృప్తి, ఆందోళన నెలకొంటుంది. దీనికి తోడు జిల్లాల్లో కౌలు రైతుల పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. కౌలు రైతుల్లో సగం మంది అప్పులపాలై ఆందోళన చెందుతున్నారు. వీరికి కనీసం రైతుబంధు లాంటి స్కీములు కూడా అమలు చేయకపోవడం వల్ల వారు అసంతృప్తితో ఉన్నారు. సాగుభూమి ఎప్పటికప్పుడు

తగ్గిపోవడం, కమతాలు చిన్నవిగా ఉండడం, వ్యవసాయంపై ప్రభావం చూపుతున్నట్లు స్పష్టమవుతోంది. సాగు చేస్తున్న పంటలకు ఆశించిన ధరలు రాకపోవడం వల్ల రైతులకు ఇబ్బందులు ఎదురవు తున్నాయి. రైతుల అవసరాల మేరకు బ్యాంకులు రుణాలు అందించడం లేదు. దీంతో వడ్డీ వ్యాపారస్తుల వద్దకు వెళ్లాల్సి వస్తోంది. తీరా అప్పులు తీర్చలేక వారు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి ఏర్పడుతుంది. ప్రభుత్వ రుణమాఫీ పథకం అమలు చేస్తున్నప్పటికీ విడతల వారీగా బ్యాంకుల్లో జమ చేయడం వల్ల పెద్దగా ప్రయోజనం ఉండడం లేదు. 55 నుంచి 60 శాతం


మంది రైతులు బ్యాంకుల నిబంధనలు భరించలేక ప్రైవేటు వడ్డీ వ్యాపారుల దగ్గర అత్యధిక వడ్డీలు చెల్లించి అప్పులను తీసుకుంటున్న దాఖలాలున్నాయి. ఇకపోతే ధాన్యం కొనుగోళ్లు ఒక ఎత్తయితే తడిసిన ధాన్యం

కొనడం మరో ఎత్తు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యంతో రైతులు లబోదిబోమంటున్నా..పాలకులు ఎవరు కూడా పట్టించుకోవడం లేదు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ధాన్యం తడవడంతో పాటు పంటలు చాలావరకు నీటమునుగుతున్నాయి. వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం సకాలంలో రంగంలోకి దిగడంలేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఏటా తడిసిన ధాన్యంతో రైతులు లబోదిబో మంటున్నారు. మరోవైపు ధాన్యం కొనుగోళ్లు చేయాలని రైతులు ఆందోళన చెందుతున్నా ఆదుకునే వారు,సమాధానం చెప్పడం లేదు. ధాన్యం కొనుగోళ్లలో శ్రద్ధ చూపని పాలకులు కిలో రూపాయి బియ్యం విషయంలో ఏ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. మరోవైపు తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వం అందచేస్తున్న కిలో రూపాయి బియ్యం పథకం పక్కదారి పడుతోంది. రూపాయికి కొత్తిమీర కూడా లభించని ఈ రోజుల్లో ఇంకా ఈ పథకాన్నికొనసాగించడం ఆర్థిక భారం తప్ప మరోటి కాదు. ఆర్థిక మందగమనం నేపథ్యంలో అనేక పథకాలను సమీక్షించాల్సి ఉంది. నిరుపేదలకు ఉచిత పథకాలపై సమీక్షించకుంటే తెలుగు రాష్ట్రాల్లో ఆర్థికమాంద్యం కూడా తీవ్ర ప్రభావం చూపగలదు. ప్రజలు చెమటోడ్చి పన్నుల రూపంలో కట్టిన డబ్బులు వృధా పథకాలతో దుబారా చేస్తున్న పథకాలకు చరమగీతం పలకలి. నిజానికి ఈ డబ్బులతో రైతుల వద్ద ఉన్న ధాన్యం కొంటే కొంత ఊరట కలిగేది. ధాన్యం కొనడం వల్ల ఎంత ఖర్చవుతుందో అంత లెక్క కట్టి ఆ మేరకు బియ్యం పథకం ధరలను పెంచాలి. ప్రజల డబ్బులకు జవాబుదారీగా ఉండాల్సిన పాలకులు తమకు అనుగుణంగా, ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం పథకాలను కొనసాగించడం సరికాదు. ఈ క్రమంలో సమగ్రవ్యవసాయ విధానంపై కసరత్తు చేయాలి. వ్యవసాయరంగ నిపుణులను, అనుభవమున్న రైతులను సమీకరించి సమగ్రంగా చర్చించాలి. అప్పుడే వ్యవసాయాన్ని పండగ చేయవచ్చు.

(ఆధ్యాత్మిక చింతన)

# దంతేరాస్ రోజు.. బంగారమే కొనాలని లేదు

**తమలపాకులతోనూ లక్ష్మీదేవినిపూజించవచ్చు**




**ధన్** తేరాస్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందరికీ ఈ పండుగ గురించి తెలుసు. ధంతేరాస్ రోజు ధన్వంతరీని పూజిస్తారు. ధన్వంతరీని పూజించడం వల్ల ఆర్థిక కష్టాలు, అనారోగ్య సమస్యలు దూరమవుతాయన్న నమ్మకం. ఈ ధంతేరాస్ నుంచే దీపావళి పండుగ ప్రారంభం అవుతుంది. ఈ ఏడాది అక్టోబర్ 29న ధంతేరాస్ వస్తుంది. ఈ రోజున చాలా మంది బంగారం, వెండి ఆభరణాలను కొనుగోలు చేస్తారు.బంగారం, వెండి వస్తువులు, ఆభరణాలను కొనలేని వారు కూడా ఉంటారు. అలాంటి వారు ఇప్పుడు చెప్పే వాటిని కొన్నా చాలా మంచిదని, ఆర్థికంగా బలపడతారని పండితులు చెబుతారు. హిందూ సంప్రదాయం ప్రకారం ఇంట్లో ఎలాంటి శు భకార్యాలను తలపెట్టినా తమలపాకులను ఉపయోగిస్తూ ఉంటారు. తమల పాకులను లక్ష్మీ దేవి స్వరూపంగా కూడా భావిస్తారు. ధంతేరస్ రోజున తమల పాకులు కొని లక్ష్మీ దేవికి నైవేద్యంగా పెడితే.. ఆ జగన్మాత ఆశీస్సులు లభిస్తాయని అంటారు. ఆ తర్వాత రోజు వాటిని ఓ పవిత్ర నదిలో వదిలేయడం మంచిది. అలాగే కొత్తిమీర కొని ఇంటికి తీసుకొచ్చినా కూడా చాలా మంచిది.

# ఆస్తులపై ప్రేమతో బంధాలు..అనుబంధాలు మార్చారు

## జగన్ బెయిల్ రద్దుకు కుట్ర ఓ పచ్చి అబద్ధం

## షేర్లను ఎప్పుడైనా బదిలీ చేసుకునే అధికారం

## జగన్ వ్యవహారంపై షర్మిల ఘాటు సమాధానం



చెల్లిపై ప్రేమతో జగన్ షేర్లు బదిలీ చేశారనేది పచ్చి అబద్ధమని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. జగన్ బెయిల్ రద్దుకు కుట్ర అనడం శతాబ్దపు పెద్ద జోక్ అని వ్యాఖ్యానించారు. ఆస్తుల వ్యవహారంలో ఆమె.. జగన్‌కు పలు ప్రశ్నలు సంధించారు. ఆస్తులపై ప్రేమతో రక్త సంబంధం, అనుబంధాలను మార్చారు. కుటుంబ విషయాలను రోడ్డు మీదకు తీసుకువచ్చారు. అది చాలదన్నట్లు ఇప్పుడు కోర్టుల వరకు తీసుకెళ్లారు. ఆస్తులను లాక్కోవడానికి కారణంగా చెబుతున్నారు కానీ వాస్తవం కాదు. ఈడీ కేసులు, బెయిల్ రద్దవుతుందని కారణాలు చెబుతున్నారు. సరస్వతి కంపెనీ షేర్లను ఈడీ అటాచ్ చేయలేదు. రూ.32 కోట్ల విలువైన కంపెనీ భూమిని ఈడీ అటాచ్ చేసింది. కంపెనీ షేర్లను ఎప్పుడూ ఈడీ అటాచ్ చేయలేదు. ఏ సమయంలోనైనా షేర్లను బదిలీ చేసుకోవచ్చు. ఏ కంపెనీ ఆస్తులనైనా ఈడీ అటాచ్ చేసినా.. షేర్ల బదిలీని ఆపలేదు. 2016లో ఈడీ అటాచ్ చేసినందున షేర్ల బదిలీ చేయకూడదని జగన్ వాదిస్తున్నారు. షేర్లు బదిలీ చేస్తే బెయిల్ రద్దవుతుందని వాదిస్తున్నారు. 2019లో 100శాతం వాటాలు బదలాయిస్తామని ఎంవోయూపై సంతకం ఎలా చేశారు. అప్పుడు మీ బెయిల్ సంగతి గుర్తుకు రాలేదా? 2021లో క్లాసిక్, సండూరు షేర్ల కొనుగోలుకు ఎలా అనుమతి ఇచ్చారు? షేర్లను రూ.42 కోట్లకు కొనుగోలుకు తల్లికి ఎలా అనుమతి ఇచ్చారు? అప్పుడు మీ బెయిల్ సంగతి గుర్తుకు రాలేదా? 2021లో జగన్, అతని భార్య షేర్లను తల్లి గిఫ్ట్‌డీడ్ ఎలా ఇచ్చారు? అని షర్మిల ప్రశ్నించారు. ఇటీవల జగన్ ఓడాక ఈ ప్రాజెక్టును వదులుకోవడం ఇష్టం లేదు. భారతి సిమెంట్స్ బ్యానర్ కింద సరస్వతి సిమెంట్ చేపట్టాలని యత్నం. అందుకే ఇప్పుడు ఈడీ అటాచ్ అంశాన్ని లేవనెత్తారు. షేర్లు బదిలీ చేయలేమని జగన్ చెబుతున్నారు. కంపెనీ భూమి తప్ప షేర్లు అటాచ్ చేయనందున షేర్లు బదిలీ చేయవచ్చని వివరించారు.

# భార్యను చంపిన భర్త రిమాండ్...!!

## వివరాలు వెల్లడించిన పోలీసులు...!!

## మృతురాలి చిన్నమ్మ ఫిర్యాదుతో కేసు...!!




**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** భార్యను కొట్టి చంపిన భర్తను తాండూరు పోలీసులు రిమాండుకు తరలించిన సంఘటన వికారాబాద్ జిల్లా తాండూర్ లో చోటుచేసుకుంది.తాండూరు పట్టణ సీఐ సంతోష్ కుమార్ ఓ ప్రకటనలో కేసు వివరాలను వెల్లడించారు. యాలాల మండలం కమాల్‌పూర్‌కు చెందిన సూజాత(23)కు 8ఏండ్ల క్రితం వివాహము జరిగింది. మొదటి భర్త నుంచి విడిపోయిన సుజాత కమాల్‌పూర్ గ్రామానికి చెందిన శ్రీకాంత్(28)ను రెండో వివాహము చేసుకుంది.కొన్నాళ్లుగా వారు పాత తాండూరు రైల్వే గేటు సమీపంలో ఓ ఇంటిని అద్దెకు తీసుకుని జీవనం సాగిస్తున్నారు.గురువారం ఉదయం ఇద్దరి మధ్య కుటుంబ కలహాలతో వాగ్వివాదం జరిగింది. శ్రీకాంత్ విచక్షణ కోల్పోయి సుజాతను కర్రతో కొట్టాడు. రక్తపు మడుగులో సుజాతను ఆమె చిన్నమ్మ గిరిజాపురం చంద్రమ్మ తాండూరులోని జిల్లాప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అప్పటికే ఆమె మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు.మృత్యురాలి చిన్నమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. శుక్రవారం హతుడు శ్రీకాంత్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించాడు. దీంతో నిందితున్ని కోర్టులో హాజరు పరిచి రిమాండుకు తరలించడం జరిగిందని సీఐ సంతోష్ కుమార్ తెలిపారు.

# మేమే పేదల ఇళ్లకు భూమిని దానం చేసాం

## మాపై తప్పుడు ఆరోపణలు సరికాదు

## హాజి బేగం వారసుడు మాజిద్ షరీఫ్

**క్రైమ్ మిర్రర్, మల్కాజ్గిరి :** మాకు వారసత్వంగా వచ్చిన భూమిలో పేదల ఇళ్ల కోసం ఉచితంగా అందజేసాం మా పై సూర్యనారాయణ రెడ్డి వారసులు తప్పుడు ఆరోపణలు చేయడం సమంజసం కాదని అత్తాపూర్‌కు చెందిన హాజిబేగం వారసుడు మాజిద్ షరీఫ్ అన్నారు. మౌలాలి డివిజన్ ఆర్టిసి కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాకు వారసత్వంగా వచ్చిన భూమిలో పేదలకు ఇళ్ళు స్థలాల కోసం పిల్లి నర్సింగ్ రావు నగర్ కాలనీలో నాలుగు ఎకరాల భూముని ఉచితంగా ఇచ్చారన్నారు. మల్కాజ్గిరి కి చెందిన సూర్య నారాయణ రెడ్డి మా భూముల విషయాన్ని పెద్ద అంశంగా చూపించాలనే తలంపుతో పోలీసులు, రాజకీయ నాయకులు మా వెనక ఉన్నట్లు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. తమపై తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తిరుమలనగర్ లోని 398, 399, 409, 410 సర్వే నంబర్ లలోని మాకు వారసత్వంగా వచ్చిన ఆస్తిపై కన్నేసిన సూర్యనారాయణ రెడ్డి, ఆయన వారసులు మాపై తప్పుడు ప్రచారాలు చేస్తూ రెచ్చగొట్టే విధంగా ప్రయత్నం చెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందులో భాగంగా గురువారం సూర్యనారాయణ రెడ్డి కుమారులు రాకేష్ రెడ్డి, జయశంకర్ రెడ్డి,



శ్రీకాంత్ రెడ్డి తమ అనుచరులతో ప్రహరి గోడను కూల్చారన్నారు. దీనిపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. వారిపై మల్కాజిగిరి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయినట్లుగా తెలిపారు. మాపై ఆరోపణలు చేసిన వారి వద్ద ఎమున్నా కోర్టు ద్వారా తేల్చుకోవాలన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆకస్మిక తనిఖీ

**జగిత్యాలజిల్లా ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మల్లాపూర్ మండల లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల ను జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు.క్లాస్ రూమ్ లో తనిఖీ చేస్తూ పిల్లలతో మాట్లాడారు . కమ్యూనికేషన్ స్కిల్స్, రైటింగ్ స్కిల్స్ వాటి గురించి వివరించారు. భవిష్యత్తులో మీకు ఏ ప్రభుత్వ , ప్రైవేటు ఉద్యోగం సంపాదించాలన్న మీకు కమ్యూనికేషన్స్ స్కిల్స్ తప్పనిసరి ఉండాలని తెలిపారు. కళాశాలకు రెగ్యులర్ గా వచ్చి మీ ఉత్తీర్ణత శాతాన్ని కాలేజీ యొక్క ఉత్తిర్ణ శాతాన్ని పెంచాలని తెలపడం జరిగింది. అనంతరం ప్రిన్సిపాల్ బండి సత్యనారాయణ అధ్యక్షతన కళాశాల బృందంతో మీటింగ్ ఏర్పాటు చేసి ఆధ్యాపకులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు ఎలాంటి నష్టం జరగకుండా ఈ విద్యా సంవత్సరం సిలబస్ తొందరగా పూర్తి చేసి, ప్రాక్టికల్స్ వీలైనంత తొందరగా పూర్తి చేయాలని సూచన చేశారు.ఈ సమావేశంలో అధ్యాపకులైన తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్ అసోసియేషన్(711) స్టేట్ వైస్ ప్రెసిడెంట్ నంచర్ల రాజేష్, పి మహేష్ ,సంతోష్, ఏ శ్రీనివాస్, నరేష్ ,రాజేందర్, రజిత ,రాజ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ పర్యటనలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 25(క్రైమ్ మిర్రర్ ):** గవర్నర్ జిల్లా పర్యటనలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, కళాకారులు, రచయితలు, ప్రముఖులతో నిర్వహించిన ముఖాముఖిలో పాల్గొన్నారు. జిల్లాకు వచ్చిన గవర్నర్ కు ఎంపీలు రఘురామిరెడ్డి, బలరాం నాయక్, కొత్తగూడెం, భద్రాచలం ఎమ్మెల్యే లు కూనంనేని సాంబశివరావు, తెల్లం వెంకట్రావు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో బి. రాహుల్ , ఎస్పీ రోహిత్ రాజ్, అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయ ఆవరణలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించి క్రీడాకారులను అభినందించి, ఇందిరా మహిళా శక్తి స్టాల్ లో అమ్ముతున్న పౌషకాహార తిను బండారలను కొనుగోలు చేశారు.





## వెలగని వీధిదీపాలు... పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు...

**గండిపేట్(క్రైం మిర్రర్):** రోడ్లన్ని అంధకారంలో ఉంటే ప్రయాణించడం ఎలా... పాదాచారులు, ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నా అధికారులకు పట్టన్నట్లు వ్యవహరిస్తున్న తీరును చూసి ప్రజలు ఆగ్రహానికి గురవుతున్నారు. గత అనేక రోజులుగా ప్రధాన రహదారులపై వెలగని వీధి దీపాల కారణంగా ప్రజలు నానా అవస్తలు పడుతున్నారు. లైట్లు లేక ప్రయాణించే సమయంలో అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి ఆసుపత్రుల్లో చేరే దుస్థితిని ఏర్పడుతుందని వాపోతున్నారు. కాటేదాన్ ఓల్డ్ కర్నూల్ రోడ్డులో ప్రమాదాలు పెరుగుతున్నాయని ప్రయాణికులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయంలో ఈ ప్రాంతంలో అంధకారం పెరగడంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు తెలుపుతున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన రాజేంద్రనగర్ సర్కిల్ నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి, నరేష్‌యాదవ్‌లు సంబంధిత అధికారులకు ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరడం జరిగిందన్నారు. అధికారులు దయచేసి ఈ ప్రమాదకర పరిస్థితిని సీరియస్‌గా తీసుకోని త్వరితగతిన చర్యలు తీసుకోని సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.






## గ్యార్మీ షరీఫ్ ఉత్సవాలు శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలి ...

### కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

**కూకట్ పల్లి, అక్టోబర్ 25 (క్రైమ్ మిర్రర్):** కూకట్ పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమీర్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి అల్లాపూర్ డివిజన్ సఫదర్ నగర్ లో నిర్వహించిన గ్యార్మీ షరీఫ్ ఉత్సవాలకు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ నాయకులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మూడువేల మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము వేణు, మొయిజుద్దీన్, విటల్ రెడ్డి, కనకయ్య, సయ్యద్ ఐజాజ్, మస్తాన్ రెడ్డి, నజీర్, ఇర్ఫాన్, శివ చౌదరి, సంతోష్ , కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటాం...

### కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలన్ హనుమంత్ రెడ్డి...



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 25 (క్రైమ్ మిర్రర్):** మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటానని కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమంత్ రెడ్డి అన్నారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 131 డివిజన్ కుత్బుల్లాపూర్ పరిధిలోని శ్రీ రామ్ నగర్, బాపునగర్ గత నెలరోజులుగా నీటి సమస్యని ఉందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా వారు వెంటనే కమీషనర్, ఏ ఈ, డిఈ లతో మాట్లాడి మినిస్టర్ ఇంచార్జి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా పూర్తి చేస్తానని హామీయిచ్చారు. అనంతరం శ్రీ రామ్ నగర్, బాపు నగర్ కాలనీ సభ్యులు హనుమంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెంటయ్య, భాస్కర్ రెడ్డి, విజయ్ కుమార్, శ్రీనివాస్ రావు, సతీష్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, నాగేశ్వరా రావు తదితరులు పాల్గొన్నారు.

## 16 బస్తాల అక్రమ రేషన్ బియ్యం పట్టివేత ఒకరిపై కేసు నమోదు


### మండల ఎస్ఐ ఎస్. కృష్ణయ్య



**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మాడుగులపల్లి:** అక్రమంగా నిల్వ ఉంచిన 16 బస్తాల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు మండల ఎస్సై ఎస్ కృష్ణయ్య తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. నల్గొండ జిల్లా మాడుగుల దామరచర్ల మండలం కేజేఆర్ కాలనీకి చెందిన దానవత్ బాలమ్మ అనే మహిళ మాడుగుల పల్లి మండల కేంద్రంలో గుట్టుగా పీడీఎస్ బియ్యం దందాని సాగిస్తుంది. ఆ విషయం తెలుసుకున్న ఎస్సై కృష్ణయ్య మండల కేంద్రంలోని ఓ ఇంట్లో అక్రమంగా 16 బస్తాల రేషన్ బియ్యాన్ని నిల్వ ఉంచిందని విశ్వసనీయమైన సమాచారం మేరకు మండల ఎస్సై తన సిబ్బందితో రైట్ చేసి నిల్వ ఉంచిన 16 బస్తాల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. మండలం లో ఎవరైనా అక్రమ పీడీఎస్ వ్యాపారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించాడు.

# భద్రాద్రి రాముడిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర గవర్నర్

## స్వామి వారికి పట్టు వస్త్రాలు, సమర్పించిన గవర్నర్



**భద్రాచలం అక్టోబర్ 25. (క్రైమ్ మిర్రర్ ):** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శుక్రవారం నాడు దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనానికి వచ్చిన ఆయనను దేవస్థానం ఈవో ,అర్చక స్వాములు మేళతాళాలు భాజ భజంత్రీలతో ఘనంగా స్వాగతం పలికారు. ఆయనకు వరి వట్టెం ధరించిన అనంతరం బలపీఠం వద్ద ప్రత్యేక పూజలు చేసిన అనంతరం గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీ తాయారు అమ్మ వారిని, శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం దేవస్థానం ఈవో అర్చక స్వాములు స్వామి వారి విశిష్టతను తెలిపి పట్టు వస్త్రాలు తీర్థ ప్రసాదాలు అందించారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రెండు రోజుల పర్యటన విజయవంతం అవ్వడానికి కృషిచేసిన జిల్లా అధికారులకు, ఐటీడీఏ అధికారులను అభినందిస్తున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఐ డి ఓ సి కార్యాలయంలో గవర్నర్ సమావేశం అనంతరం వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులను సాధించిన పలువురు ప్రముఖులు, రచయితలు, కళాకారులు, సాహితీవేత్తలు, డాక్టర్లు, అడ్వకేట్లు, అవార్డుగ్రహీతలతో కలిసిన అనంతరం జిల్లా కలెక్టర్ మరియు ఐటీడీఏ పీవో బి రాహుల్ మాట్లాడుతూ 24 మరియు 25 తేదీలలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రెండు రోజుల పర్యటనలో భాగంగా సంబంధిత అధికారులు వారి వారి శాఖల ప్రగతి నివేదికలతో పాటు పర్యటన విజయవంతం అవ్వడానికి ఎంతో కృషి చేశారని ఆయన తెలుపుతూ పర్యటన విజయవంతం అవ్వడంలో పాలుపంచుకున్న వివిధ శాఖల అధికారులు సిబ్బంది ఐటీడీఏ మరియు సిబ్బంది, స్వయం సహాయక మహిళా బృందాలకు గిరిజన మహిళలకు పోలీస్ శాఖ వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో బి రాహుల్, ఎస్పీ రోహిత్ రాజ్, దేవస్థానం ఈవో రమాదేవి, ఆర్డీవో దామోదర్ రావు మరియు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలు ఇంట్లోని చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసి అందించాలి

### బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజలు పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడు ఆరోగ్యంగా ఉంటారని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని 4,5,6 డివిజన్‌లలో తడి, పొడి చెత్త సేకరణ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలకు, సిబ్బందికి పలు సూచనలు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు చెత్తను వేసేందుకు మూడు రకాల డబ్బాలను అందించడం జరిగిందన్నారు. ఆకుపచ్చ రంగు డబ్బలో తడి చెత్త, నీరం రంగు డబ్బాలో పోడి చెత్త, ఎరుపు రంగు డబ్బాలో హానికర చెత్తను వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్, శానిటరీ జవాన్లు మల్లేష్, కృష్ణ, లక్ష్మి, నారాయణ, రాము తదితరులు పాల్గొన్నారు.

# మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నాం

### రాజేంద్రనగర్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి





**గండిపేట్(క్రైం మిర్రర్):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కష్టపడి పని చేస్తున్నామని రాజేంద్రనగర్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా హెూలియో దాసరి సంఘం కమిటి సభ్యులతో కలిసి వారి విజ్ఞప్తి మేరకు నూతన కమ్యూనిటీహాల్ కోసం జీహెచ్ఎంసీ అధికారులతో చర్చించారు. అదే విధంగా నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డులను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో ఎక్కడ కూడా నాణ్యత లోపాలు లేకుండా అభివృద్ధి పనులను చేపట్టాలన్నారు. నాణ్యత ప్రమాణాలు ఆపటిస్తు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన అధికారులను ఆదేశించారు. అదే విధంగా వేయవలసిన కొన్ని రోడ్లు ప్రాంతాన్ని వీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ నర్సింహ్మమూర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్, కిరణ్, దేవులపల్లి దాసు, తలారి చిన్న, శ్రీకాంత్‌రెడ్డి, దాసు, గణేష్‌ముదిరాజ్, కిషన్, శంకర్, నిహాల్‌యాదవ్, పాండుయాదవ్, అమర్, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**గండిపేట్(క్రైం మిర్రర్):** విద్యుత్ మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాను శనివారం నిలిపి వేస్తున్నట్లు నార్సింగి సెక్టార్ ఏఈ వి.మణికంఠ ఒక ప్రకటనలో తెలిపారు. నార్సింగి%-%1 సబ్‌స్టేషన్ పరిధిలోని బృందావన్ ఫీడర్‌లో ఉదయం 11.30 నుంచి 12 గంటల వరకు బృందావన్ కాలనీ, కృష్ణ గోషాల ఫీడర్ పరిధిలో ఉదయం 10.30 నుంచి 11 గంటల వరకు సెవన్ హిల్స్ బ్యాక్‌సైడ్, కృష్ణాగోషాల తదితర ప్రాంతాల్లో కోత ఉంటుందన్నారు. మార్కెట్ యార్డు సబ్‌స్టేషన్ బాలాజీ నగర్ ఫీడర్‌లో ఉదయం 11 నుంచి ఒంటి గంట వరకు మంచిరేవుల, మంత్రీ విల్లాస్, గ్రీన్ లాండ్, జై హిందూ కాలనీ, వివేకానంద ఫీడర్ పరిధిలో ఉదయం 11.30 నుంచి 12 గంటల వరకు నార్సింగి గ్రామం, నార్సింగి హైట్స్, క్యూబా కాలనీ, క్యూస్వా కాలనీ, వివేకానందనగర్, కోకాపేట్ సబ్‌స్టేషన్ పరిధిలోని బాబుఖాన్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుంచి 12.30 వరకు 250 స్పైర్ యార్డ్ గోల్డెన్ మైల్, బాబుఖాన్ విల్లాస్, గ్రాండ్ ఇన్‌ఫ్రా టెక్ విల్లాస్, దంతూ స్ట్రీట్, వట్టినాగులపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని జీఎంఆర్ ఖానాపూర్ ఫీడర్ పరిధిలో 12 గంటల నుంచి 12.30 వరకు ఖానాపూర్ గ్రామం, ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు, ఇబ్రహీంబాగ్ సబ్‌స్టేషన్ పరిధిలోని మిత్రీ%-%1 పీడర్ పరిధిలో ఉదయం 10.30 నుంచి 11 గంటల వరకు రామ్‌దేవ్‌గూడ, వన్ మోర్ నగర్ కాలనీ, నెక్నాంపూర్ తదితర ప్రాంతాల్లో కోత ఉంటుందన్నారు. మరమ్మత్తుల కారణంగా ఈ కోతలు విధిస్తున్నామన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సిబ్బందికి సహకరించాలని కోరారు.

# పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30వేలు పరిహారం ఇవ్వాలి

### దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** అకాల వర్షాలకు పంట దెబ్బ తిని నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30వేలు పరిహారం ఇవ్వాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం దామరచర్ల మండలంలోని కేజీఆర్ కాలనీ, దిలావర్ పూర్ గ్రామాలతో పాటు పలు గ్రామాలలో అకాల వర్షంతో నేలకొరిగిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి సాగు చేసుకున్న రైతులకు అకాల వర్షాలు నిండా ముంచాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా రైతులు నష్టపోవాల్సి వచ్చిందన్నారు. వ్యవసాయ, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నష్టపోయిన పంటల వివరాలు సేకరించి ఎకరాకు 30వేలు ఆర్థిక సాయం చేసి రైతులను ఆదుకోవాలన్నారు. పంటల బీమా పథకం వర్తింపజేయాలన్నారు. రైతులను ఆదుకొని ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. లేనిపక్షంలో రైతులను సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ జిల్లా నాయకులు వినోద్ నాయక్, శశిధర్ రెడ్డి, మండల నాయకులు కోటిరెడ్డి, దయానంద్, ధీరవత్ శ్రీను నాయక్, మట్టయ్య, రైతులు పీక్య, శేఖర్ రెడ్డి,వాగ్య ,హన్మ్మ, చిన్య, చంద్రకళ పాల్గొన్నారు.



# లక్ష్మిరామ్ హరన్ అసోసియేషన్ నూతన కార్యవర్గం అ్యధ్యక్షులుగా సాయిరెడ్డి

**గండిపేట్(క్రైం మిర్రర్):** అత్తాపూర్ డివిజన్‌లోని లక్ష్మిరామ్ హరన్ ప్లాట్ యజమానుల సోసైటీ నూతన కార్యవర్గం ఏర్పాటైంది. మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సోసైటీ నిబంధనల ప్రకారం ఏర్పాటైన ఈ కార్యవర్గానికి జిల్లా కోఆపరేటివ్ అధికారి సుధాకర్ ఆమోదముద్ర వేశారు. ఎల్.ఆర్‌హెచ్ ప్లాట్ ఓనర్స్ మెయింటెనెన్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సోసైటీ లిమిటెడ్ అసోసియేషన్ ఏకగ్రీవంగా ఎన్నికైయింది. ఈ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా శీలం సాయిసత్యనారాయణరెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా నెట్టెం కన్నబాబు, సెక్రటరీగా శివకుమార్ తిరుమల్లి, జాయింట్ సెక్రటరీగా వారణాసి సుబ్రహ్మణ్యం కాశ్యప్, కోశాధికారిగా గోబిందు పంకజగర్వాల్, బోర్డు ఆఫ్ డైరెక్టర్లుగా హరికిషన్ అగర్వాల్, పుంజాల దేవరాజు, తోట శ్రీనివాస్, మేడం వరలక్ష్మిలు ఎన్నికైయ్యారు. ఎలక్షన్ ఆఫీసర్‌గా జిల్లా కోర్టు సీనియర్ అధికారి వెంకటరంగారెడ్డి వ్యవహరించారు. ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి సహకరించిన అపార్ట్‌మెంట్ వాసులందరికి ప్రెసిడెంట్ సాయిరెడ్డి, డైరెక్టర్ హరికిషన్ అగర్వాల్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

# బీడీ కార్మికుల మహాసభను జయప్రదం చేయండి

### జిల్లా ఉపాధ్యక్షులు ఇరుగురాల భూమేశ్వర్ పిలుపు..



**జగిత్యాలజిల్లా ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** రేపు మల్యాల లో 2వ జిల్లా మహాసభలు A.I.T.U.C.26 న జగిత్యాల జిల్లా మల్యాల లో జరగబోయే బీడీ కార్మికుల (AITUC) అనుబంధ సంఘం మహాసభను జయప్రదం చేయాలని జిల్లా నాయకులు ఇరుగురాల భూమేశ్వర్.పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా లక్ష పైచిలుకు కార్మికులు ఉంటారని పేర్కొన్నారు బీడీ పరిశ్రమ సంక్షోభంలో అనేక హక్కులు సంక్షేమ పథకాలు కోల్పోతున్నారు.కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాల వల్ల ఈ బీడీ కట్టల పైన నిండు డేంజర్ గుర్తులు వేయడం బీడీ ఆకు కొనడం, బీడీ కట్టల అమ్మకంపై GST ని పెంచి అనేక రకాల నిషేధాలు పెట్టడం మూలంగా కొంతమేరకు ఉపాధిని కార్మికులు కోల్పోయి పని లేని పరిస్థితి ఏర్పడింది.ESI హాస్పిటల్ ను జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలి. బీడీ పరిశ్రమపై పలుమార్లు పెంచుతున్న GST పన్నును తగ్గించాలి. విద్యార్థులకు సంక్షేమ పథకాలు అయినా బీడీ స్కాలర్ షిప్, ఇండ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయం ఇతర పథకాలు యధావిధిగా కొనసాగించాలి.EPFO సంస్థలో P. F కు రాజీనామా అనంతరం బీడీ కార్మికులకు కనీస పెన్షన్ 6000 రూపాయలు ఇవ్వాలి. చాలీచాలని వేతనాలతో తమ జీవితాలను నెట్టుకొస్తున్న బీడీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈ మహాసభను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ మహాసభలో బీడీ కార్మికులు పెద్ద ఎత్తున వారు ఎదుర్కొంటున్న సమస్యలను మహాసభ దృష్టికి తీసుకురావడంతోపాటు చర్చలో పాల్గొని కార్మిక వర్గ ప్రజా సంఘ నిర్మాణానికి పునాదులు వేయాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, జిల్లా నాయకులు శనిగారపు ప్రవీణ్, గాద దేవదాసు, వెన్న మహేష్,మండల A.I.T. U.C కన్వీనర్ రాచర్ల సురేష్, మండల మహిళ బీడీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు...

# తిరుమలను దర్శించుకున్న రామ్మోహన్‌నాయుడు



అమరావతి, (ఆర్ఎన్ఎ) అక్టోబర్ 25: కేంద్ర పౌరవిమానాయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు శుక్రవారం తిరుమలను దర్శించుకున్నారు. తెల్లవారుజామున వీఐపీ దర్శన సమయంలో సతీసమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కేంద్ర మంత్రి రాక సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదల ప్రకారం స్వాగతం పలికారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయం బయట మీడియాతో మంత్రి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గడిచిన నాలుగు నెలల్లో తిరుమలను ప్రక్షాళన చేశామని, తిరుమలకు వచ్చే భక్తులు నేడు చాలా సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. కేంద్రం సమన్వయంతో రాష్ట్రం గాడిలో పడిందని అన్నారు. ఏపీని అభివృద్ధి చేసే దిశగా ప్రధాని మోదీ నిర్ణయాలు తీసుకుంటున్నారని చెప్పారు.

**తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ**

తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో 9 కంపార్టుమెంట్లలో వేచియుండగా టోకెన్లు లేని భక్తులకు 6 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 61,004 మంది భక్తులు దర్శించుకోగా 20,173 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా రూ. 3.48 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

# విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

## భారత రాష్ట్ర సమితి మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ

## నూతన డిఈ రమేష్‌చంద్రను సన్మానించిన బీఆర్ఎస్ నేతలు



గండిపేట్(క్రైం మిర్రర్): మణికొండ మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న విద్యుత్ సమస్యలపై అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యలు తలెత్తకుండా చూడాలని భారత రాష్ట్ర సమితి మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించి విద్యుత్ డిఈ రమేష్‌చంద్రను శుక్రవారం బీఆర్ఎస్ ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. అలాగే మణికొండలో నెలకొన్న విద్యుత్ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ పంచవటి కాలనీ, తనాష నగర్, హుడా కాలనీ, ఖిజ్రా కాలనీ, కేపిఆర్ కాలనీ, నెక్నాంపూర్ పరిధిలోని బాబు హిల్స్‌లో త్రీ ఫేస్ సప్లై, వెంకటేశ్వర కాలనీలో 11 కేవీ లైన్, పోల్స్ రీప్లేస్ వంటి విషయాలు, ఇంటర్నేట్ వైర్ల కారణంగా ప్రమాద భరితంగా పరిస్థితి నెలకొందని తెలిపారు. పుప్పాలగూడ పరిధిలోని నెమలినగర్ వద్ద ట్రాన్స్‌పార్మర్ ప్రమాద ఘంటికలు మోగుతున్నాయని వెంటనే షిఫ్టింగ్ చేయాలన్నారు. ఓవర్‌లోడ్ అయిన ట్రాన్స్‌పార్మర్‌లు, పాడైపోయిన సర్వీస్ లీడ్స్ పరంగా తరచుగా జరుగుతున్న విద్యుత్ అంతరాయం సరి చేయాలన్నారు. జంగిల్ కటింగ్ పేరుతో వదలిన చెత్త చేదారాన్ని శుభ్ర పరచడం జాప్యం జరగుతున్న కారణాల వల్ల మున్సిపాలిటీ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని అన్ని విషయాలు వివరంగా తెలుపడం జరిగిందన్నారు. మణికొండలోని అన్ని సమస్యలపై వినతిపత్రం అందించామని ఆయన సానుకూలంగా స్పందించారని తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. వెంటనే ఏఈకి ఫోన్ చేసి సమస్య పరిష్కరించాలని ఆదేశించారన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ధనరాజ్, కౌన్సిలర్ ఆలస్యం నవీన్‌కుమార్, మహిళ అధ్యక్షురాలు రూపారెడ్డి, ముత్తంగి లక్ష్మయ్య, అందే లక్ష్మణ్‌రావు, రాజేంద్రప్రసాద్, గుట్టమీది నరేందర్, విఠల్, సంగం శ్రీకాంత్, కిరణ్, శ్రీధర్, టైగర్ రేఖ, అశ్వక్ ఆలీ తదితరులున్నారు.



# మహిళ ఆదేశం రాజన్న విన్నపం

### అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు

### అక్రమ మద్యం గుడుంబా గంజాయి నిర్మూలన కై నాంపల్లి లో భారీ ర్యాలీ

### చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ కు వినతి పత్రం

**క్రైమ్ మిర్రర్ నాంపల్లి:** నియోజకవర్గంలోని యువత మద్యం, గంజాయి వంటి మారక ద్రవ్యాలకు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ తమ భవిష్యత్తు జీవిత లక్ష్యం కొరకు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి తెలిపారు. మునుగోడు సభ్యులు రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం నియోజకవర్గ వ్యాప్తంగా పూర్తి స్థాయిలో అక్రమ మద్యం, గుడుంబా, గంజాయి వంటి మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా చేయు పోరాటంలో భాగంగా మహిళల విన్నపం రాజన్న ఆదేశం అనే కార్యక్రమాన్ని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవింద్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని నాంపల్లి బస్టాండ్ నుండి భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించడం అంబేద్కర్ చౌరస్తాలో మనోహరం నిర్వహించి మద్యం, గంజాయి మారక ద్రవ్యాల నిర్మూలన కై మండల ప్రజల సమక్షంలో తీర్మానం జరిగింది. అదేవిధంగా మండల తహసిల్దార్ దేవ సింగ్ కు మద్యం, మారక ద్రవ్యాల నిర్మూలనకు చట్టపరమైన చర్యలను తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మాజీ పూల వెంకటయ్య మాట్లాడుతూ అక్రమ మద్యం, బెల్ట్ షాప్ ల మాటున గుడుంబా, గంజాయి, మాదక ద్రవ్యాలను యువత వినియోగించడం వలన రక్షణ కరువై ఎంతో మంది జీవితాలను, కుటుంబాలను, ఎన్నో రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటిని నిర్మూలించుట కు చేయు పోరాటంలో ప్రతి ఒక్కరు పాల్గొని ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి సంజీవరెడ్డి, శివారెడ్డి, ఏరెడ్ల నారాయణరెడ్డి, మలిగిరెడ్డి, మల్లిగిరెడ్డి చంద్రా రెడ్డి, కోరే యాదయ్య, దామెర యాదగిరి, దండిగ నరసింహ, నేతల కొండలు తల్లోజు హనుమంతచారి,ఈద శేఖరు, జంపాల సైదులు, సబ్బిడ్డి అరుణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్, కార్యకర్తలు, మహిళలు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# లక్ష్మీరామ్ హరన్ అసోసియేషన్ నూతన కార్యవర్గం అ్యధ్యక్షులుగా సాయిరెడ్డి

**గండిపేట్(క్రైం మిర్రర్):** అత్తాపూర్ డివిజన్‌లోని లక్ష్మీరామ్ హరన్ ప్లాట్ యజమానుల సొసైటీ నూతన కార్యవర్గం ఏర్పాటైంది. మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ నిబంధనల ప్రకారం ఏర్పాటైన ఈ కార్యవర్గానికి జిల్లా కోఆపరేటివ్ అధికారి సుధాకర్ ఆమోదముద్ర వేశారు. ఎల్.ఆర్‌హెచ్ ప్లాట్ ఓనర్స్ మెయింటెనెన్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ అసోసియేషన్ ఏకగ్రీవంగా ఎన్నికైయింది. ఈ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా శీలం సాయిసత్యనారాయణరెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా నెట్టెం కన్నబాబు, సెక్రటరీగా శివకుమార్ తిరుమల్లి, జాయింట్ సెక్రటరీగా వారణాసి సుబ్రహ్మణ్యం కాశ్యప్, కోశాధికారిగా గోబింద పంకజగర్వాల్, బోర్డు ఆఫ్ డైరెక్టర్లుగా హరికిషన్ అగర్వాల్, పుంజాల దేవరాజు, తోట శ్రీనివాస్, మేడం వరలక్ష్మిలు ఎన్నికైయ్యారు. ఎలక్షన్ ఆఫీసర్‌గా జిల్లా కోర్టు సీనియర్ అధికారి వెంకటరంగారెడ్డి వ్యవహరించారు. ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి సహకరించిన అపార్ట్‌మెంట్ వాసులందరికి ప్రెసిడెంట్ సాయిరెడ్డి, డైరెక్టర్ హరికిషన్ అగర్వాల్‌లు కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రభుత్వ భూమిపైనే కన్నేసిన కేటుగాళ్ళు

### తుక్కుగూడ మున్సిపాలిటీలో రెచ్చిపోతున్న మట్టి మాఫియా

### పోలీసులను,రెవే న్యూ అధికారులను చుక్కలు చూపిస్తున్న కేటుగాళ్ళు

### ముఠాగా ఏర్పడి అక్రమంగా మట్టిని తరలిస్తున్న గ్యాంగ్

### ప్రభుత్వ భూమిపై కన్నేసిన అక్రమార్కులు ៸ అధికారులకు సవాల్ గా మారింది...?

### మట్టి మాఫియాతో అధికారులు చేతులు కలుపుతున్నారని ఆరోపిస్తున్న ప్రజలు





**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీలో రోజు రోజు కు పెరిగిపోతున్న మట్టి మాఫియా ఆగడలు గత 15 రోజుల నుండి మట్టి మాఫియా ఒక ముఠాగా ఏర్పడి ప్రభుత్వ భూములను కొల్లగొడుతూ సొమ్ము చేసుకుంటున్నారు. తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల హౌసింగ్ బోర్డ్ కాలనికి చెందిన రావిర్యాల గేటు నుండి రావిర్యాలకు వెళ్ళే ప్రధాన రోడ్డు సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిపై కన్నేసిన కేటుగాళ్ళు ప్రతి రోజు రాత్రి 12గంటల తర్వాత జెసిబి,సహాయంతో తెల్లవార్లు టిప్పర్లతొ మట్టిని తరలిస్తున్నారు కనీసం రోజుకు 5 లక్షల వరకు మట్టిని తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. గత 15రోజులనుండి పత్రికల్లో వార్తలు వస్తున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తి న్నట్టుగా వ్యవహిస్తుండడంతో ప్రజలకు అధికారులపై నమ్మకం పోతున్నదని ఆరోపిస్తున్నారు. రెవిన్యూ అధికాలురు వెంటనే స్పందించి మట్టి మాఫియాని అరికట్టాలని, ప్రభుత్వ భూములకు ముళ్ల కంచెలు వేసి వాటిపై ద్రుష్టి పెట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వ భూమిలో అక్రమంగా మట్టిని తీసి దర్జాగాసొమ్ము చేసుకుంటున్న వారిపై చేర్యలు తీసుకోవాలని కోరుతున్నారు రావిర్యాల గేటువద్ద ఉన్న సిసి కెమెరాలను పరిశీలించి కేతుగాళ్ళను గుర్తించి మట్టిని తరలిస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఎఫ్ & వో ట్రేడింగ్ అంటే టైమ్‌పాస్ కాదు..




ముంబై: ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ (ఎఫ్అండ్‌వో) ట్రేడింగ్ అనేదేమీ టైమ్‌పాస్‌గా చేసే ఆషామాషీ వ్యవహారం కాదని మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ హెూల్‌టైమ్ సభ్యుడు అశ్వని భాటియా వ్యాఖ్యానించారు. ఇన్వెస్టర్లు దీన్ని మరింత సీరియస్‌గా తీసుకోవాలని మార్నింగ్‌స్టార్ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా సూచించారు. సెబీ అధ్యయనం ప్రకారం సంస్థాగత ఇన్వెస్టర్లే ఎఫ్అండ్‌వోలో లాభపడుతుండగా, 93 శాతం మంది రిటైల్ ఇన్వెస్టర్లు నష్టపోతున్నారని వెల్లడైన విషయాన్ని భాటియా గుర్తు చేశారు. ఈ నేపథ్యంలోనే చిన్న మదుపరుల ప్రయోజనాలను కాపాడే ఉద్దేశంతో ఎఫ్అండ్‌వో ట్రేడింగ్‌ను కట్టడి చేసేందుకు సెబీ తీసుకుంటున్న చర్యలను ఇన్వెస్టర్లు వ్యతిరేకిస్తుండటం సరికాదని ఆయన తెలిపారు. 2020లో కరోనా వైరస్ మహమ్మారి తర్వాత నుంచి ఎఫ్ అండ్ ఓలో రిటైల్ ఇన్వెస్టర్ల సంఖ్య గణనీయంగా పెరిగిందని చెప్పారు. అయితే, ఎఫ్అండ్‌వో సెగ్మెంట్లో రిటైల్ ఇన్వెస్టర్ల సంఖ్య పెరగడం మంచిదేమీ కాదని, ఆందోళనకరమని భాటియా అభిప్రాయపడ్డారు. "అంతర్జాతీయంగా నమోదయ్యే డెరివేటివ్స్ వాల్యూమ్స్‌లో సగభాగం పైగా వాటా భారత్‌దే ఉండటం గొప్పగా అనిపించినా, ఇది మనం ధరించడానికి ఇష్టపడని కిరీటంలాంటిది" అని వ్యాఖ్యానించారాయన.

# ఐటీసీ లాభం ఫ్లాట్




న్యూఢిల్లీ: ప్రయివేట్ రంగ డైవర్సిఫైడ్ దిగ్గజం ఐటీసీ లిమిటెడ్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) రెండో త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలు సాధించింది. జూలై%-%సెప్టెంబర్(క్యూ2)లో కన్సాలిడేటెడ్ నికర లాభం స్వల్పంగా 2 శాతం పెరిగి రూ. 5,054 కోట్లను అధిగమించింది. గతేడాది(2023-24) ఇదే కాలంలో రూ. 4,965 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం మరింత అధికంగా 16 శాతం ఎగసి రూ. 22,282 కోట్లను తాకింది. గత క్యూ2లో రూ. 19,270 కోట్ల టర్నోవర్ సాధించింది.

**హెూటళ్ల బిజినెస్ ఏకీకృతం**

ప్రస్తుతం హెూటళ్ల బిజినెస్‌ను ప్రత్యేక కంపెనీగా విడదీసే ప్రణాళికల్లో ఉన్న ఐటీసీ బోర్డు తాజాగా ప్రత్యర్థి సంస్థలలో గల వాటాలను ఏకీకృతం చేసే ప్రతిపాదనకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. సొంత అనుబంధ సంస్థ రస్సెల్ క్రెడిట్(ఆర్‌సీఎల్) ద్వారా ఆతిథ్య రంగ దిగ్గజాలు ఒబెరాయ్, లీలా హెూటళ్లలోగల వాటాలను కొనుగోలు చేయనుంది. ఈఐహెచ్(ఒబెరాయ్) లిమిటెడ్‌లో 1.52 కోట్ల ఈక్విటీ షేర్లను, హెచ్ఎల్‌వీ(లీలా)లో 34.6 లక్షల షేర్లను బుక్ విలువ ఆధారంగా కొనుగోలు చేయనుంది. దీంతో ఈఐహెచ్‌లో ఐటీసీకి 16.13 శాతం, హెచ్ఎల్‌వీలో 8.11 శాతం చొప్పున వాటా లభించనుంది. ప్రస్తుతం ఈఐహెచ్‌లో ఐటీసీకి 13.69 శాతం, ఆర్‌సీఎల్‌కు 2.44 శాతం చొప్పున వాటా ఉంది. ఇక హెచ్ఎల్‌వీలో ఐటీసీకి 7.58 శాతం వాటా ఉంది.



## ల్యాండ్ డీల్స్ జోరు.. టాప్‌లో హైదరాబాద్

న్యూఢిల్లీ: భారత రియల్ ఎస్టేట్ రంగంలో భూముల క్రయవిక్రయాలు ఈ ఏడాది జనవరి%-%సెప్టెంబర్‌లో భారీగా పెరిగాయి. రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ సీబీఆర్ఈ ప్రకారం.. 100 కంటే ఎక్కువ భూ ఒప్పందాలు జరిగాయి. ఈ ఒప్పందాల్లో భాగంగా సుమారు 1,700 ఎకరాలు చేతులు మారాయి. గతేడాది ఇదే కాలంలో 60 డీల్స్‌కుగాను 1,200 ఎకరాలు చేతులు మారాయి. డీల్స్ సంఖ్య పరంగా ఈ ఏడాది 65 శాతం వృద్ధి నమోదైంది. ల్యాండ్ డీల్స్‌లో ఆరు ప్రధాన భారతీయ నగరాలు ఢిల్లీ%-%ఎన్‌సీఆర్, ముంబై, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు, పుణే ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. ఈ ఏడాది జరిగిన ల్యాండ్ డీల్స్‌లో రెసిడెన్షియల్ 61 శాతం, ఇండస్ట్రియల్, లాజిస్టిక్స్ 13 శాతం, ఆఫీస్ విభాగం 8 శాతం నమోదయ్యాయి. విభిన్న రకాల ఆస్తులకు సంబంధించి పెరిగిన భూ ఒప్పంద కార్యకలాపాలు బలమైన పెట్టుబడిదారుల సెంటిమెంట్‌ను, భారతీయ రియల్ ఎస్టేట్ మార్కెట్ అభివృద్ధి చెందుతున్న తీరుతెన్నులను ప్రతిబింబిస్తున్నట్లు సీబీఆర్ఈ తెలియజేసింది."రెసిడెన్షియల్, ఆఫీస్, డేటా సెంటర్ల వంటి అభివృద్ధి చెందుతున్న విభాగాలలో బలమైన వృద్ధిని చూస్తున్నాం. భారత రియల్ ఎస్టేట్ రంగం యొక్క దీర్ఘకాలిక అవకాశాలపై పెట్టుబడిదారులు మరింత నమ్మకంగా ఉన్నారనడానికి ఇది నిదర్శనం. ఈ ఆశావాదం భారత్‌ను రియల్ ఎస్టేట్ పెట్టుబడులకు వ్యూహాత్మక మార్కెట్‌గా నిలుపుతోంది. వివిధ మార్కెట్లలో బలమైన డిమాండ్, అనుకూల ఆర్థిక పరిస్థితులతో కలిపి వృద్ధికి అనుకూల వాతావరణాన్ని సృష్టించింది. మార్కెట్ స్థిరత్వం, దీర్ఘకాలిక వృద్ధి అవకాశాలను నొక్కి చెప్పే వ్యూహాత్మక పెట్టుబడుల ద్వారా ఈ ఊపు కొనసాగుతుందని ఆశిస్తున్నాం" అని సీబీఆర్ఈ వివరించింది.

## ప్యూర్ ఈవీ దివాలీ ఆఫర్లు



హైదరాబాద్: ప్యూర్ ఈవీ.. దీపావళి పండుగను దృష్టిలోపెట్టుకొని ఇటీవల మార్కెట్లోకి విడుదల చేసిన సరికొత్త మోటర్‌సైకిళ్లపై రూ.20 వేల వరకు తగ్గింపు ధరకు విక్రయిస్తున్నది. వచ్చే నెల 10 వరకు అందుబాటులో ఉండనున్న ఈ ఆఫర్లతో ఈ బైకుల ప్రారంభ ధర రూ.99,999కి తగ్గనున్నది. అడ్వాన్స్ ఫీచర్లతో రూపొందించిన ఎకోడ్రైఫిట్, ఈట్రైస్ట్ ఎక్స్‌లో క్లౌడ్ అలర్ట్, స్మార్ట్ బ్యాటరీ మేనేజ్‌మెంట్, సింగిల్ చార్జింగ్‌తో 171 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. ఈ సందర్భంగా కంపెనీ ఫౌండర్, ఎండీ నిశాంత్ దొంగారి మాట్లాడుతూ. .కాలుష్యాన్ని తగ్గించడానికి అధిక ప్రాధాన్యతనివ్వడంలో భాగంగా ఈవీల కొనుగోళ్లను ప్రోత్సహించడానికి ఈ ఆఫర్లను తీసుకొచ్చినట్లు చెప్పారు.

## మొన్న జొమాటో.. నేడు స్విగ్గీ: పెరిగిన ప్లాట్‌ఫామ్ ఫీజు

జొమాటో తన ప్లాట్‌ఫామ్ ఫీజును పెంచిన తరువాత.. స్విగ్గీ కూడా ఇదే బాటలో అడుగులు వేసింది. ఇప్పటికే 7 రూపాయలుగా ఉన్న ప్లాట్‌ఫామ్ ఫీజును రూ. 10లకు చేసింది. అంటే మూడు రూపాయలు పెంచిందన్నమాట. కాబట్టి ఇకపైన స్విగ్గీ ప్రతి ఆర్డర్ మీద రూ. 10 ఫీజు వసూలు చేస్తుంది. జొమాటో ప్లాట్‌ఫామ్ ఫీజులను పెంచిన తరువాత స్విగ్గీ ఈ నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించిన అప్డేట్స్ కూడా ఇప్పటికే యాప్‌లో కనిపిస్తున్నాయి. పండుగ సమయంలో సేవలను నిర్విరంగా అందించడానికి ఈ ఫీజులను పెంచినట్లు స్విగ్గీ వెల్లడించింది. ఇప్పుడు జొమాటో ప్లాట్‌ఫామ్ ఫీజు కూడా రూ. 10లకు చేరింది. ఫుడ్ డెలివరీ సంస్థలు తమ ప్లాట్‌ఫామ్ ఫీజులను పెంచడంతో పలువురు నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఫుడ్ ఆర్డర్ ఉచిత డెలివరీతో ప్రారంభమైంది, ఇప్పుడు జీఎస్టీ, డెలివరీ, ప్యాకింగ్ ఛార్జీలు, ప్లాట్‌ఫారమ్ ఫీజు ఇలా భారీగా పెంచేశారు అని వెల్లడించారు. డెలివరీ చార్జీలకంటే కూడా ప్లాట్‌ఫారమ్ ఫీజు భవిష్యత్తులో ఎక్కువవుతుందని మరికొందరు అభిప్రాయపడ్డారు.

## మైక్రోసాఫ్ట్ నుంచి ఎక్కువగా వెళ్లిపోతున్నది మహిళలే..




ప్రపంచ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్‌లో వింత ధోరణి కనిపిస్తోంది. సంస్థను వీడుతున్న ఉద్యోగుల్లో అత్యధికం మహిళలే ఉంటున్నారు. నిష్క్రమిస్తున్న వారిలో లాటిన్స్, నల్ల జాతీయులు ఉండటంతో కంపెనీ శ్రామికశక్తి వైవిధ్యంపై ప్రభావం చూపుతోంది.మైక్రోసాఫ్ట్ డైవర్సిటీ అండ్ ఇన్‌క్లూషన్ నివేదిక ప్రకారం.. జూన్ 30తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో ప్రపంచవ్యాప్తంగా కంపెనీని వీడివెళ్లిన ఉద్యోగుల్లో మహిళలు 32.7% మంది ఉన్నారు. ఇది అంతకు ముందు ఏడాదితో పోల్చితే 31% పెరిగింది. స్వచ్ఛంద నిష్క్రమణలు, తొలగింపులు అన్నింటినీ క్రోడీకరించి రూపొందించిన ఈ రిపోర్ట్‌ను తాజాగా విడుదల చేశారు. అమెరికాకు సంబంధించిన నిష్క్రమణలలో నల్లజాతి కార్మికులు 10% ఉన్నారు. అంతకుముందు సంవత్సరం ఇది 8.7 శాతంగా ఉండేది. ఇక లాటిన్ అమెరికన్‌ల నిష్క్రమణలు 8% నుండి 9.8 శాతానికి పెరిగాయి. ఇక పురుషులు, ఆసియన్ ఉద్యోగుల విషయానికి వస్తే ఇది విరుద్ధంగా ఉంది. 2023లో కంటే గతేడాది వీరి నిష్క్రమణలు తక్కువగా నమోదయ్యాయి. ప్రత్యర్థి కంపెనీలు అవలంభిస్తున్న పోకడలే ఇందుకు కారణంగా మైక్రోసాఫ్ట్ పేర్కొంటోంది. అలాగే తమ భౌతిక, ఆన్‌లైన్ రిటైల్ వ్యాపారాలలో మార్పులు కూడా కొంత మేరకు కారణమైన ఉండచ్చొని చెబుతోంది. పెద్దగా ప్రాతినిధ్యం లేని సమూహాల నుండి ఉద్యోగులను నియమించుకోవడాన్ని మైక్రోసాఫ్ట్ ఎప్పుడూ కొనసాగిస్తోందని, అయితే వారిని నిలుపుకోవడానికి మరింత చేయాల్సి ఉందని మైక్రోసాఫ్ట్ చీఫ్ డైవర్సిటీ ఆఫీసర్ లిండ్సే-రే మెక్ఇంటైర్ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు.

# సాంకేతికతతో వాహన చోరీకి చెక్




**ఒకవేళ దొంగిలించినా దొంగలను ఇట్టే పట్టేయవచ్చు**

**వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్‌తో వాహనాలకు రక్షణ**

**వీటీఎస్ టెక్నాలజీని వాడుకోవాలంటున్న అధికారులు**

గుడ్లవల్లేరు: మన ఇంటి ఎదుట సీసీ కెమెరాలున్నా.. లాక్ చేసిన వాహనాలు సైతం చోరీకి గురయ్యే అవకాశాలు ఉన్నాయి. అయితే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వాహనాల చోరీని అరికట్టవచ్చు. ఒకవేళ వాహనాలు చోరీకి గురైనా దొంగలను ఇట్టే పట్టించేందుకు ఈ సాంకేతిక పరిజ్ఞానం దోహదపడుతుంది. అదే వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్. ఈ వ్యవస్థ అభివృద్ధి చెందిన దేశాల్లో ఇప్పటికే విజయవంతమైంది. మన దేశంలో పట్టణాల్లో ఉపయుక్తమవుతోంది. లక్షల వ్యయంతో లారీలు, కార్లు, బైకులు కొనుగోలు చేసే వాహనదారులు వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్‌ను కొంతఖర్చుతో అమర్చుకోవాలని పోలీసు, రవాణా శాఖ అధికారులు సూచిస్తున్నారు.

**జీపీఎస్ శాటిలైట్ ద్వారా సిగ్నల్స్**

జీపీఎస్ శాటిలైట్ నుంచి సిగ్నల్స్ వీటీఎస్‌కు వచ్చి అక్కడి నుంచి సెల్ టవర్ ద్వారా సర్వర్‌కు వస్తాయి. వీటీఎస్ పూర్తిగా వెబ్ ద్వారా పని చేస్తుంది. మన వాహనంలో జీపీఆర్ఎస్, ఆర్ఎఫ్‌డీ యూనిట్‌ను అమర్చుకోవాలి. సర్వర్ నుంచి యూజర్‌కు వివరాలు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాయి. వీటిని కంప్యూటర్, ల్యాప్‌టాప్, స్మార్ట్ ఫోన్, ఐప్యాడ్‌లకు అనుసంధానం చేసుకోవచ్చు. తద్వారా వాహనం ఎక్కడికి వెళ్తున్నా.. మొబైల్‌లో చూసుకోవచ్చు.

**మార్కెట్లో సెక్యూర్టీ డివైజ్‌లు**

టూ వీలర్స్‌కు సైతం సెక్యూర్టీ డివైజ్‌లు మార్కెట్లో అందుబాటులో ఉంటున్నాయి. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో కూడా వెహికల్ డివైజ్‌లు అందుబాటులో ఉన్నాయి. వీటిని వాహనాలకు అమర్చితే చోరీలకు కళ్లెం వేసినట్లే. చోరీ చేసినా డివైజ్ యాక్టివేట్ అయి ఇంజిన్ స్టార్ట్ కాకుండా పోతుంది. ఒకవేళ బైక్‌లో డివైజ్‌ను తొలగించినా బైక్ హారన్ మోగటంతో పాటు బండి స్టార్ట్ అవ్వదు. జీపీఆర్ఎస్ ద్వారా బైకిస్ట్ ఫోనుకు అనుసంధానం చేయటం వలన ఆ మొబైల్‌కు సమాచారం వెళుతుంది. ఫోనుకు అలెర్ట్ మెసేజ్ వచ్చేస్తుంది.

**ఎన్నెన్నో ప్రయోజనాలు...**

మహిళల ప్రయాణంలో వెహికల్ ట్రాకింగ్‌తో ఎంతో మేలు చేకూరుతుంది. ప్రయాణంలో వారు ఎక్కడ ఉన్నదీ తెలుస్తుంది. గమ్యస్థానం చేరేంతవరకు ఆందోళన చెందకుండా ఉండవచ్చు.


క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

విలేకరులు కావలెను

క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు,
నియోజకవర్గం, మండలాలవారీగా
అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది
నెంబరుకు సంప్రదించగలరు.

93934 46188

## హొటళ్లకు బాంబు బెదిరింపు..


### ఉలిక్కిపడ్డ తిరుపతి



**తిరుపతి(క్రైమ్ మిర్రర్):** తిరుపతి: తిరుపతిలో బాంబు బెదిరింపులు కలకలం సృష్టించాయి. స్టార్ హొటళ్లను పేల్చేస్తామంటూ గుర్తుతెలియని వ్యక్తులు బెదిరింపులకు పాల్పడ్డారు. లీలామహల్ సమీపంలోని మూడు ప్రైవేటు హొటళ్లు, కపిలతీర్థం, అలిపిరి సమీపంలోని హొటళ్లకు మెయిల్స్ ద్వారా బెదిరింపులు వచ్చాయి. నగదు ఇవ్వాలని, లేదంటే చంపుతామని, మీ హొటళ్లలో పలుచోట్ల బాంబులు పెట్టామని హెచ్చరించినట్లు తెలుస్తుంది. సమాచారం అందుకున్న పోలీసులు రంగంలోకి దిగారు. హొటల్స్‌లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. అయితే ఎక్కడా పేలుడు పదార్థాలు లేవని నిర్ధారించారు. బాంబు బూచీ సమాచారంతో నగర వాసులు ఉలిక్కి పడ్డారు. కాగా, ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మెయిల్ ఎవరుచేశారు, ఎక్కడి నుంచి వచ్చాయనే విషయంపై ఆరాతీస్తున్నారు. తిరుపతి విమానాశ్రయంలో స్టార్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఎస్5-154 విమానానికి బాంబు బెదిరింపు వచ్చినట్లు పోలీసులు తెలిపారు. ఆదమ్‌లాన్‌జా 333 పేరుతో ఉన్న ఎక్స్ ఖాతా నుంచి బెదిరింపు మెసేజ్ పంపినట్లు చెప్పారు. వెంటనే అప్రమత్తమై ఎయిర్?పోర్టుకు సమాచారం అందించినట్లు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఒడిషాలో తీరం దాటిన దానా తుఫాన్

### తీరం వెంట 120 కి.మీ వేగంతో గాలులు
### గాలుల ధాటికి పలుచోట్ల నేలకూలిన చెట్లు
### తీరప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలు



విశాఖపట్టణం,అక్టోబర్25(ఆర్ఎన్ఎ): వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన 'దానా' తుపాను తీరం దాటింది. ఒడిశాలోని బిత్తర్‌కనిక జాతీయ పార్క్, ధమ్రా మధ్య గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ పక్రియ ప్రారంభమైనట్లు వాతావరణ శాఖ పేర్కొంది. శుక్రవారం ఉదయం వరకు ఇది కొనసాగి తుపాన్ బలహీనపడనుంది. తుపాను తీరం దాటే సమయంలో భద్రక్, కేంద్రపార జిల్లాల్లో గంటలకు 120 కి.మీ వేగంతో తీవ్రంగా గాలులు వీచాయి. గాలుల ధాటికి పలుచోట్ల చెట్లు నేలకూలాయి. తుపాన్ ప్రభావంతో ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. విద్యా సంస్థలకు శుక్రవారం సెలవు ప్రకటించాలని అధికారులు రెండు రాష్ట్రాలకు సూచించారు. కోల్‌కతా, భువనేశ్వర్ ఎయిర్‌పోర్ట్‌ను గురువారం సాయంత్రం శుక్రవారం 9 గంటల వరకు మూసి ఉంచనున్నారు. రెండు రాష్ట్రాల్లో మొత్తం 400 రైళ్లను రద్దు చేశారు. అధికారులు తుపాను ప్రభావితమయ్యే ప్రాంతాలను నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే పక్రియ చేపట్టారు. తీవ్ర తుఫాన్ దానా .. శుక్రవారం తెల్లవారు జామున పూరి సమీపంలోని ధమ్రా- హబలి ఖాతి మధ్య ప్రాంతంలో తీరాన్ని దాటింది. దీంతో ఈ ప్రాంతంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. గంటకు వంద నుంచి నూట ఇరవై కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాళ్లు తీరం దాటి సమయంలో వీస్తున్నాయి. ఇప్పుడు పశ్చిమ వాయువ్య దిశగా కదులుతుంది... ఇది క్రమంగా బలహీనపడే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉత్తర ఒరిస్సా ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీని ప్రభావంతో ఉత్తరకొస్తా జిల్లాల్లో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. శనివారం ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కూడా అక్కడక్కడ వర్షాలు పడడానికి ఆస్కారం ఉంది. ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ మాట్లాడుతూ.. హబాలి ఖాతి నేచర్ క్యాంప్, ధమ్రాకు సమీపంలో తుపాన్ 'దానా' తీరం దాటిందని, రాత్రి 1:30 గంటల నుంచి శుక్రవారం తెల్లవారు జాము 3:30 గంటల మధ్య తీరం దాటిందన్నారు. ల్యాండ్‌ఫాల్ పక్రియ మరో 2-3 గంటల పాటు కొనసాగుతుందని, ఇది పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ మధ్యాహ్నం నుంచి క్రమంగా బలహీన పడుతుందని, ఉత్తరాంధ్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రోణంకి కూర్మనాథ్ సూచించారు. మరోవైపు దానా తుపానుతో రాష్ట్రానికి ముప్పు తప్పింది. తూర్పు మధ్య బంగాళాఖాతంలోని తీవ్ర వాయుగుండం పశ్చిమ వాయవ్యంగా పయనించి బుధవారం నాటికి తుఫాన్‌గా బలపడింది. తరువాత వాయవ్యంగా గంటకు 12 కి.మీ. వేగంతో ప్రయాణిస్తూ రాత్రి 10 గంటలకు ఒడిసాలోని పారాదీప్‌కు 420 కి.మీ, ధామ్రాకు 450 కి.మీ, సాగర్ ద్వీపానికి (పశ్చిమ బెంగాల్) 500 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. దీనికి ఒమన్ దేశం సూచించిన 'దానా' అని పేరు పెట్టారు. తుఫాను వాయవ్యంగా పయనించే క్రమంలో తీవ్ర తుఫాన్‌గా బలపడి ఈరోజు ఉదయానికి వాయవ్య బంగాళాఖాతంలోకి ప్రవేశించింది. ఈ క్రమంలో తీవ్ర తుఫాన్ ఒడిసాలో తీరం దాటిన నేపథ్యంలో ఏపీకి ప్రత్యేకించి ఉత్తరాంధ్రకు ముప్పు తప్పింది. తీరం దాటే సమయంలో ఉత్తరాంధ్రలో పలుచోట్ల చెదురుమదురు వర్షాలు మాత్రమే కురుస్తాయని ఐఎండీ తెలిపింది. ఉత్తరాంధ్ర తీరం వెంబడి బలమైన గాలులు వీస్తున్నందున ఈనెల 26 వరకు మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని విశాఖ తుఫాన్ హెచ్చరిక కేంద్రం హెచ్చరించింది. విశాఖపట్నం, గంగవరం, కాకినాడ, మచిలీపట్నం, నిజాంపట్నం, కృష్ణపట్నం ఓడరేవులలో రెండో నంబరు హెచ్చరిక ఎగురవేశారు. కళింగపట్నం, భీమునిపట్నం ఓడరేవులకు సమాచారం అందించారు.



## నౌక ఢీకొనడంతో కూలిన బాల్టిమోర్ వంతెన

### రూ.840 కోట్లు చెల్లించేందుకు అంగీకారం

**న్యూయార్క్(క్రైమ్ మిర్రర్):** అమెరికాలోని బాల్టిమోర్‌లో నౌక ఢీకొనడంతో ఓ వంతెన కూలి పోయింది. ఈ ఏడాది మార్చిలో జరిగిన ఈ ఘటనపై కార్గోషిప్‌కు చెందిన యజమానితో రూ.840 కోట్ల నష్టపరిహారం చెల్లింపునకు ఒప్పందం జరిగినట్లు అమెరికా న్యాయశాఖ తెలిపింది. 'ఆరుగురి ప్రాణాలు బలిగొనడంతో పాటు భారీ నష్టాన్ని కలిగించిన ఈ ఘోరమైన ఘటనకు దాదాపు ఏడు నెలల తర్వాత పరిష్కారం లభించింది. మేము ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకున్నాం. గ్రేస్ ఓషన్ ప్రైవేట్ లిమిటెడ్, సినర్జీ మెరైన్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా 101.1 మిలియన్ డాలర్లు (రూ.840 కోట్లు) చెల్లించేందుకు అంగీకరించాయని న్యాయశాఖ అధికారి బెంజమిన్ మిజర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇదిలాఉండగా.. ఫ్రాన్సిస్ స్కాట్ కీ వంతెన పునర్నిర్మాణానికి సంబంధించిన నష్టపరిహారాన్ని ఈ ఒప్పందంలో చేర్చలేదని న్యాయశాఖ వెల్లడించింది. ఇది మేరీల్యాండ్ రాష్ట్రానికి చెందిన ప్రత్యేక దావా అంశమని పేర్కొంది. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన ఆరుగురు కార్మికుల కుటుంబాలు దాఖలు చేసిన పిటిషన్లపై వాదనలు కొనసాగుతున్నట్లు తెలిపింది. నౌక ఢీకొనడంతో పటాప్‌స్కో నదిపై ఉన్న ఫ్రాన్సిస్ స్కాట్ కీ వంతెన కుప్పకూలిన విషయం తెలిసిందే.

## ఈ రెండు ఉంటే.. ఉచిత గ్యాస్ సిలిండరు



**అమరావతి (క్రైమ్ మిర్రర్):** ఏపీ ప్రజలకు గుడ్‌న్యూస్. ప్రభుత్వం దీపావళి ధమాకా వార్త చెప్పింది. ఈ నెల 29 నుంచి ఉచిత గ్యాస్ పథకం బుకింగ్స్ ప్రారంభమవుతందన్నారు ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్. ఈనెల 31 నుంచి మార్చి 31 వరకు మొదటి సిలిండర్ ఎప్పుడైనా తీసుకోవచ్చని అన్నారు. గ్యాస్ కనెక్షన్ ఉండి తెల్ల రేషన్ కార్డు, ఆధార్ ఉన్నవాళ్లు ఈ పథకానికి అర్హులని అన్నారు. అర్హత ఉన్న ప్రతీ కుటుంబం అక్టోబర్ 31 నుంచి మార్చ్ 31 వరకు మొదటి సిలిండర్ ఎప్పుడైనా తీసుకోవచ్చని చెప్పారు. గ్యాస్ సిలిండర్ అందిన వెంటనే మీరు డబ్బు చెల్లిస్తే 48 గంటల్లో ప్రభుత్వం తిరిగి డీబీటీ ద్వారా నగదు వెనక్కి ఇచ్చేస్తుందన్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే 1967 కు కాల్ చేసి సేవలు పొందొచ్చని మంత్రి చెప్పారు. వీలైనంత ఎక్కువ మందికి పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని.. ప్రస్తుతం 1.47 కోట్లు వైట్ రేషన్ కార్డ్స్ ఉన్నట్లు వెల్లడించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. అధికారంలోకి వస్తే ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఉస్తామని కూటమి హామీ ఇచ్చింది. ఆ హామీ మేరకు ఆ పథకాన్ని అమలుచేస్తూ చంద్రబాబు సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఈ దీపావళి నుంచి ఈ పథకం అమలులోకి వస్తుంది. అర్హులైన వారందరికీ ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లను ప్రభుత్వం ఉచితంగా ఇవ్వనుంది. ఈ పథకానికి ఏడాదికి 2వేల 684 కోట్లు ఖర్చవుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది.


## రైతులను దెబ్బతీసిన అకాల వర్షం

### ధాన్యం సేకరణ సత్వరం చేపట్టాలి

**అనంతపురం,(క్రైమ్ మిర్రర్):** అకాల వర్షాలతో అన్నదాత నిండా మునిగిపోయాడు. చేతికి అందివచ్చిన పంట నీటిపాలైంది. ఆరుకాలం కష్టించిన రైతులకు కన్నీళ్లే మిగిలాయి. పలు మండలాల్లో పంట నష్టపోయినట్లు అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. జిల్లాలో అకాల వర్షంతో వేలాది మంది రైతులు తీవ్రంగా నష్టపోయారు. నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి. కల్లాల్లో ఆరబెట్టిన పంట పూర్తిగా తడిసిపోయింది. మొక్కజొన్నకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ ఏడాది ముందస్తుగా రబీలో శనగ పంటను సాగు చేయగా అది కూడా వర్షం ధాటికి దెబ్బతింది. మిరప, ఉల్లి, అరటి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇకపోతే అనంతపురం జిల్లాను భారీ వరదలు ముంచెత్తాయి. గత పదేళ్లలో ఎన్నడూ లేనంత వరదలు వచ్చాయి. వర్షం.. జిల్లాను అతలాకుతలం చేసింది. జిల్లాలో ఉన్న పిల్ల కాలువ దగ్గర నుంచి వాగులు, వంకలు.. పొంగిపొర్లాయి. భూగర్భజలాలు పెరిగాయి. రోడ్లు డ్యామేజ్ అయ్యాయి. పంటలు దెబ్బతిన్నాయి. ఇప్పుడిప్పుడే జిల్లాలో సాధారణ పరిస్థితులు కనిపిస్తున్నాయి. గతంలో చుక్క నీటి కోసం అల్లాడిపోయిన ప్రాంతాల్లో భారీ నీటి ప్రవాహాలు కనిపిస్తున్నాయి.

## నరేంద్రమోదీతో జర్మన్ ఛాన్స్‌లర్ ఒలాఫ్ స్కోల్జ్ సమావేశం

### పలు అంశాలపై సుదీర్ఘ చర్చ



**న్యూఢిల్లీ (క్రైమ్ మిర్రర్):** భారత ప్రధాని నరేంద్రమోదీతో జర్మన్ ఛాన్స్‌లర్ ఒలాఫ్ స్కోల్జ్ సమావేశమయ్యారు. పలు అంశాలపై చర్చించేందుకు గాను శుక్రవారం వీరిద్దరూ సమావేశమయ్యారు. ఇందులో భాగంగానే ఇరు దేశాల మధ్య పలు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారు. ముఖ్యంగా రక్షణ, వాణిజ్యం, స్వచ్ఛ ఇంధన రంగాలపై ఇరువురు నేతలు విస్తృత స్థాయిలో చర్చలు జరపున్నట్లు తెలుస్తోంది. 18వ ఆసియా పసిఫిక్ కాన్ఫరెన్స్ ఆఫ్ జర్మన్ బిజినెస్‌లో పాల్గొనేందుకు జర్మనీ ఛాన్స్‌లర్ గురువారం భారత్‌కు చేరుకున్న విషయం తెలిసిందే. మూడు రోజుల పర్యటనలో భాగంగా ఢిల్లీకి వచ్చారు. గురువారం అర్థరాత్రి వచ్చిన ఛాన్సలర్‌ను రాష్ట్ర హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిత్యానంద రాయ్ కలుసుకున్నారు. ప్రధాని మోదీ ఆహ్వానం మేరకు స్కోల్జ్ అక్టోబర్ 24 నుంచి 26 వరకు భారత్‌లో అధికారికంగా పర్యటిస్తారని ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. మెరుగైన భద్రత, రక్షణ సహకారంతో పాటు ఆర్థిక సహకారం.. స్థిరమైన అభివృద్ధి భాగస్వామ్యంపై ఇరువురు నేతలు చర్చించనున్నారని తెలుస్తోంది. అదే విధంగా శుక్రవారం ఢిల్లీలో జరగనున్న 18వ ఆసియా పసిఫిక్ కాన్ఫరెన్స్ ఆఫ్ జర్మన్ బిజినెస్ సమ్మిట్‌లో ఇరువురు నేతలు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో జర్మనీతో పాటు ఇతర దేశాలకు చెందిన వ్యాపారులు, అధికారులు, రాజకీయ ప్రతినిధులు పాల్గొననున్నారు. అనంతరం జర్మీ ఛాన్స్‌లర్ గోవాకు వెళ్లనున్నారు. భారత్, జర్మనీలు 2000 నుంచి వ్యూహాత్మక భాగస్వామ్యం కలిగిఉన్నట్లు భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది.

## ఆదిత్య థాకరేపై మిలింద్ దేవ్‌రా



**మహారాష్ట్ర (క్రైమ్ మిర్రర్):** మహారాష్ట్ర మాజీ మంత్రి, మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాకరే తనయుడు ఆదిత్య థాకరేపై రాజ్యసభ సభ్యుడు మిలింద్ దేవ్‌రాను బరిలో దించాలని సీఎం ఏక్‌నాథ్ షిండే వర్గం శివసేన పార్టీ నిర్ణయించింది. ఉద్ధవ్ థాకరే వర్గం శివసేన పార్టీ అభ్యర్థిగా ఆదిత్య థాకరే నామినేషన్ దాఖలు చేసిన మరుసటి రోజే ఏక్‌నాథ్ షిండే పార్టీ ఈ నిర్ణయం తీసుకుంది. మిలింద్ దేవ్‌రా దక్షిణ ముంబై నుంచి ఇప్పటికే మూడు పర్యాయాలు ఎంపీగా గెలిచారు. ప్రస్తుతం ఆయన రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతున్నారు. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఏక్‌నాథ్ షిండే వర్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాధ్యతలను మిలింద్ దేవ్‌రాకు అప్పగించారు. అక్కడ ఆయన సమర్థంగా పనిచేయడంతో వర్లి ఆదిత్య థాకరే సొంత నియోజకవర్గం అయినప్పటికీ అక్కడ ఉద్ధవ్ థాకరే వర్గం శివసేనకు కేవలం 6,500 మెజారిటీ మాత్రమే వచ్చింది. ఇప్పుడు వర్లీలో ఆదిత్య థాకరే, మిలింద్ దేవ్‌రా మధ్య మాత్రమే పోటీలేదు.



## నెరవేరుతున్న ఏపీ ప్రజల ఆశలు

### కేంద్రం నుంచి భారీగా నిధులు

**అమరావతి(క్రైమ్ మిర్రర్):** ఏపీ ప్రజల ఆశలు నెరవేరుతున్నాయి రాజధాని వాసుల కలలు చిగురిస్తున్నాయి. ప్రతి దాంట్లో ఏపీకి కేంద్రం నుంచి అగ్ర తాంబూళం అందుతోంది. అడిగిందే తడువుగా ఏపీకి నిధుల వరద పారిస్తోంది. ఒక్క రాజధానికే కాదు శ్రీకాకుళం నుంచి శ్రీకాళహస్తి వరకు అమలాపురం నుంచి అనంతపురం వరకు. నవ్యాంధ్ర నలుమూలలా అభివృద్ధి జరిగేలా భరోసా దక్కుతోంది. కేంద్రం సరైన సమయంలో సహకారం అందిస్తూ ఉండడంతో కీలక ప్రాజెక్టులు పట్టాలెక్కుతున్నాయి. రూ.2,245 కోట్లతో 57 కి.మీ. రైల్వేలైన్ నిర్మాణం తాజాగా అమరావతి రైల్వే అనుసంధానం ప్రాజెక్టుకు సెంట్రల్ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 2 వేల 245 కోట్ల రూపాయలతో 57 కి.మీ అమరావతి రాజధానికి కొత్త రైల్వే లైన్ ఏర్పాటు కానుంది. అమరావతి నుంచి హైదరాబాద్, చెన్నై, కోల్‌కతాకు నేరుగా అనుసంధానం చేస్తూ కొత్త లైన్ నిర్మాణం జరగనుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా కృష్ణా నదిపై 3.2 కి.మీ పొడవైన వంతెన నిర్మాణం చేపట్టనున్నారు. ఇదే కాకుండా మరో గుడ్ న్యూస్ చెప్పింది కేంద్రం. ఏపీలో రహదారుల అభివృద్ధికి రూ.252.42 కోట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపింది. శ్రీకాకుళం జిల్లా రణస్థలం వద్ద 6 వరుసల ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తున్నట్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు.


**బడ్జెట్లో ఏపీకి రూ.15 వేల కోట్లు**

కేంద్రం తోడ్పాటుతో జవసత్వాలు పొంది.. అమరావతి మహా నగరంగా రూపుదిద్దుకుంటుందన్న ఆశలు మొలకెత్తుతున్నాయి. అమరావతి నిర్మాణానికి కేంద్రం భరోసా ఇవ్వడమే కాకుండా.. బడ్జెట్లో భారీగా రూ.15 వేల కోట్లు ప్రకటించింది. ఇవే కాకుండా, పోలవరంకు 12 వేల కోట్లు, కేపిటల్ ఇన్వెస్ట్మెంట్ కింద మౌలిక సదుపాయాల కల్పనకు 2400 కోట్లు, ఇండస్ట్రియల్ కారిడార్ పేరిట 5000 కోట్లు, 15 వ ఆర్థిక సంఘం నిధులు 1450 కోట్లు, విశాఖ, విజయవాడలలో మెట్రోలకు 40 వేల కోట్లకు అనుమతులు, ఏపీ అమరావతి నిర్మాణం కోసం ఏపీ సీఆర్డీయేకు 11వేల కోట్ల రుణం.. ఇలా ఏపీ ప్రభుత్వం విజ్ఞప్తులకు వెనువెంటనే స్పందిస్తూ డబ్బులు కేటాయిస్తోంది కేంద్రం. ఇటీవల వరదలతో తీవ్రంగా నష్టపోయిన ఏపీని ఆదుకునేందుకు1,036 కోట్ల రూపాయల నిధులను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో పోలవరం, విశాఖ, విజయవాడలో మెట్రో రైల్, అమరావతి లాంటివి విభజన హామీల్లో ఉన్నవే. కానీ గతంలో వీటికి కేంద్రం నుంచి పెద్దగా సహకారం లభించలేదు.



# గంగమ్మ జాతర హైలెట్ అవుతుంది

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ చిత్రం 'పుష్ప ది రూల్'. పుష్ప సినిమాకు సీక్వెల్‌గా వస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. పుష్ప నిర్మాత మైత్రీ మూవీ మేకర్స్ అధినేత రవిశంకర్ మాట్లాడుతూ.. సినిమాకు సంబంధించిన పలు విషయాలను పంచుకున్నాడు. అల్లు అర్జున్ ఈ సినిమా కోసం గత 2 ఏండ్ల నుంచి పగలు రాత్రి అని తేడా లేకుండా ఎంతో కష్టపడి పని చేశాడు. అల్లు అర్జున్ కెరీర్‌లోనే ఇది బెస్ట్ మూవీ అవుతుంది. ఇది కచ్చితంగా బ్లాక్ బస్టర్ అవుతుందనే నమ్మకం ఉంది. అలాగే ఈ సినిమాలో గంగమ్మ జాతర ఎపిసోడ్ దాదాపు 35 రోజుల పాటు జరిగింది. ఈ మూవీలోనే బెస్ట్ మాస్టర్ పీస్ ఎపిసోడ్ అవుతుంది. అలాగే పుష్ప 2 షూటింగ్ ఐటెం సాంగ్‌తో సహా నవంబర్ 5వ తారీఖుకి పూర్తవుతుంది.



# వార్-2లో మరో స్టార్ షారూఖ్ అంటూ..వార్తలు

మంచి కథ అయితే చాలు ఏ భాష సినిమాపైనా ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. దానికి తగట్టే హీరోలు కూడా కథలు, కాంబినేషన్‌లు ఎంపిక చేసుకుంటున్నారు. మల్టీస్టారర్‌కు కొత్త డెఫినేషన్ ఇస్తున్నారు. టాలీవుడ్ హీరో బాలీవుడ్ స్టార్‌తో కలిసి సినిమా చేయడం, దానికి పాన్ ఇండియా ఇమేజ్ రావడం ఇప్పుడు సర్వసాధారణమైపోయింది. మల్టీస్టారర్స్‌లో కూడా కొన్ని కాంబోలు అబ్బా ఏం కాంబినేషన్‌రా అనిపిస్తాయి. టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగ్రా అవుతుంటాయి. అలాంటి కలయికే ఎన్టీఆర్(ఔబిస) – హృతిక్ రోషన్ ఊసతిబిరతీ ఖీనీబరజీని). వీరిద్దరూ కలిసి 'వార్ 2'లో కలిసి నటిస్తున్న సంగతి తెలిసిందే. 'దేవర' తరవాత ఈ సినిమా కోసం కాల్షీట్లు కేటాయించాడు తారక్. కొన్నాళ్ల క్రితం 'వార్–2'కి సంబంధించిన కొంత చిత్రీకరణ జరిగింది. ఇప్పుడు మరో షెడ్యూల్ మొదలైంది. ఎన్టీఆర్, హృతిక్ లపై యాక్షన్ దృశ్యాలతోపాటు ఓ పాటను తెరకెక్కించనున్నారని సమాచారం. అయితే ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించి మరో వార్త నెట్టింట వైరల్ అవుతోంది. ఈ సినిమాలో షారుక్ ఖాన్ కూడా నటించబోతున్నాడని ముంబై మీడియా చెబుతున్నాయి. ఇందులో షారుఖ్ ఓ యాక్షన్ ఎపిసోడ్ లో కనిపిస్తారని, 'పఠాన్' సినిమాలో కనిపించిన లుక్‌లో ఉంటారని టాక్. అంతేకాదు.. ఎన్టీఆర్, హృతిక్, షారుఖ్ ఈ ముగ్గురూ ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తారని తెలుస్తోంది. అదే నిజమైతే థియేటర్లో అభిమానులకు పూనకాలే. షారుక్‌కు గెస్ట్ రోల్ లో ఎంట్రీ ఇవ్వడం, తన అభిమానుల్ని అలరించడం బాగా సరదా. అందులో భాగంగానే ఈ గెస్ట్ రోల్ కు 'ఓకే' చేశాడని తెలుస్తోంది.




# పుష్-2 విడుదల తేదీ ప్రకటన

## డిసెంబర్ 5న విడుదల చేయాలని నిర్ణయం

అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వం వహిస్తోన్న చిత్రం 'పుష్ప ది రూల్'. 'పుష్ప ది రైజ్'కు సీక్వెల్‌గా తెరకెక్కుతోన్న ఈ సినిమా విడుదల కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సినిమా విడుదలకు సంబంధించిన వివరాలు తెలియజేస్తూ చిత్ర నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్స్ గురువారం మీడియా ముందుకు వచ్చారు. సినిమా చిత్రీకరణకు సంబంధించిన విషయాలతోపాటు, రిలీజ్ డేట్ గురించి మాట్లాడారు. అభిమానుల కోరిక మేరకు అనుకున్న డేట్ డిసెంబర్ 6 కంటే ఒక రోజు ముందే డిసెంబర్ 5 దీనిని విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. దీనిపై బన్నీ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సుకుమార్ - అల్లు అర్జున్ హ్యాట్రిక్ కాంబినేషన్‌లో 'పుష్ప ది రైజ్' తెరకెక్కింది. రష్మిక కథానాయిక. ఫహద్ ఫాజిల్, సునీల్, అనసూయ కీలక పాత్రలు పోషించారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మితమైంది. ఎన్నో అంచనాల మధ్య 2021లో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టింది. ఈ చిత్రానికి గాను అల్లు అర్జున్ ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డును అందుకున్నారు. ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో 'పుష్ప' తీర్చిదిద్దారు. కూలీగా తన ప్రయాణాన్ని మొదలుపెట్టిన పుష్పరాజ్.. ఎర్రచందనం సిండికేట్‌ను శాసించే స్థాయికి ఎలా వెళ్లాడనే ఆసక్తికర అంశాలతో 'పుష్ప ది రైజ్' చిత్రీకరించారు. ఆ తర్వాత అతడికి ఎదురైన ఇబ్బందులు ఏమిటి? వాటిని ఎలా ఎదుర్కొన్నాడు? అనే అంశాలతో 'పుష్ప ది రూల్' సిద్ధమవుతోంది. ప్రస్తుతం ఇది చిత్రీకరణ దశలో ఉంది. రిలీజ్ డేట్ ప్రకటించడంతో త్వరగా చిత్రనిర్మాణం పూర్తి చేసే పనిలో పడ్డారు.

# అనుకోకుండా వచ్చి.. అగ్ర నటుడిని అయ్యా

## చిత్ర పరిశ్రమకు ఎంట్రీపై సూర్య వెల్లడి

భాషతో సంబంధం లేకుండా అభిమానులను సొంతం చేసుకున్నారు హీరో సూర్య. ఆయన సినిమా వస్తుందంటే కోలీవుడ్‌తో పాటు టాలీవుడ్‌లోనూ సందడి నెలకొంటుంది. ఈ స్టార్ హీరో చిత్ర పరిశ్రమ ఎంట్రీకి సంబంధించి గల కారణాన్ని వివరించారు. తన తల్లి తీసుకున్న బ్యాంక్‌లోన్ తీర్చాలని పరిశ్రమకు వచ్చినట్లు వెల్లడించారు. చదువు అయిపోగానే ఓ గార్మెంట్ కంపెనీలో ఉద్యోగంలో చేరాను. మొదట 15 రోజులకు రూ.750 ఇచ్చారు. మూడు సంవత్సరాల తర్వాత నెలకు రూ.8000 చేశారు. ఏదో ఒకరోజు సొంతంగా కంపెనీ పెట్టాలని అనుకున్నాను. ఇండస్ట్రీలోకి రావాలని ఎప్పుడూ అనుకోలేదు. ఆ సమయంలో మా నాన్నకు తెలియకుండా అమ్మ బ్యాంక్‌లో రూ.25వేలు లోన్ తీసుకున్నట్లు నాతో చెప్పింది. ఆలోన్ తీర్చడం కోసమే మణిరత్నం సినిమాలో అవకాశం రాగానే అంగీకరించా. నేను చిత్రపరిశ్రమలోకి రావాలని, నటుడిగా ఎదగాలని కలలో కూడా అనుకోలేదు. మా అమ్మకు రూ.25వేలు ఇచ్చేసి.. 'మీ లోన్ అయిపోయింది. ఇక బాధపడొద్దు' అని చెప్పేద్దామనుకున్నా.. దాని కోసం నా కెరీర్ ప్రారంభించా.. ఇప్పుడు సూర్యగా ఇంతమంది అభిమానులను సొంతం చేసుకున్నా అని సూర్య చెప్పారు. 1997లో విడుదలైన ఓ నెర్రుక్కు నెర్ అనే తమిళ సినిమా ద్వారా సూర్య ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. వసంత్ దర్శకత్వం వహించిన ఆ సినిమాను మణిరత్నం నిర్మించారు. ఇందులో విజయ్ హీరోగా నటించగా సూర్య కీలకపాత్రలో కనిపించారు. ఈ చిత్రం తర్వాత సూర్య వరుస అవకాశాలు అందుకొని స్టార్‌గా ఎదిగారు. ప్రస్తుతం సూర్య నటించిన 'కంగువా' విడుదలకు సిద్ధంగా ఉంది. శివ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం నవంబర్ 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.



# ఓ సందేశం ఇవ్వాలన్నదే మా తపన




యశ్ హీరోగా మలయాళ దర్శకురాలు గీతూమోహన్ దాస్ 'టాక్సిక్' చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. 'ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' అనేది దీని ట్యాగ్ లైన్. ఇటీవలే దీని షూటింగ్ ప్రారంభమైంది. తాజాగా ఓ మీడియా ఇంటర్వ్యూలో యశ్ మాట్లాడుతూ.. ఈ సినిమాకు 'టాక్సిక్' అనే టైటిల్‌ను తనే సూచించినట్లు చెప్పారు. ఆ టైటిల్ పెట్టడానికి గల కారణాన్ని వివరించారు. పరిశ్రమలో ఇప్పటివరకు పిల్లల కోసం చాలా కథలు తెరకెక్కాయి. కానీ మేము ఈ సినిమాతో పెద్దలకు సందేశం ఇవ్వాలని నిర్ణయించు కున్నాం. అందుకే 'ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' అనే ట్యాగ్‌లైన్ పెట్టాం. ప్రస్తుతం మనలో చాలామంది గందరగోళ పరిస్థితుల్లో ఉన్నాం. 'టాక్సిక్' అనే పదాన్ని ఎన్నో సందర్భాల్లో ఉపయోగిస్తాం. మనమందరం కూడా విషపూరిత పరిస్థితుల్లో జీవిస్తున్నాం అందుకే ఈ టైటిల్, ట్యాగ్‌లైన్ చాలా సందర్భోచితంగా అనిపించాయి. కథ వినగానే టైటిల్ సూచించా అని యశ్ చెప్పారు. దర్శకురాలు గీతూమోహన్ దాస్ గురించి యశ్ మాట్లాడుతూ.. ఆమెకు మాస్ పల్స్ తెలుసన్నారు. గతంలో ఆమె ఎలాంటి సినిమాలు చేశారు.. వాటి ఫలితమేంటి? అన్నది కాకుండా ప్రస్తుతం ఏం కథ చెప్పాలనుకుంటున్నారనేది మాత్రమే చూసినట్లు చెప్పారు. ఆమెకు సినిమా అంటే ప్యాషనని.. ఈ చిత్రంలో మహిళా పాత్రలు చాలా ఉన్నాయని వెల్లడించారు.

# ప్రాసెస్‌ని రివర్స్ చేశారట..

## మహేశ్‌బాబు, రాజమౌళి సినిమాలో మేజర్ వర్క్ ఇప్పటికే మొదలైందట!

మహేశ్‌బాబు, రాజమౌళి సినిమా ఎప్పుడు మొదలవుతుంది? అనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. స్క్రిప్ట్ వర్క్ పూర్తికావచ్చిందని, లొకేషన్ల అన్వేషణ జరుగుతున్నదని, గెటప్స్‌కు సంబంధించిన స్కెచ్‌లు గీస్తున్నారని.. ఇలా రకరకాల వార్తలు మీడియాలో ఎప్పటికప్పుడు వినిపిస్తూనే ఉన్నాయి. అయితే.. అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమాకు సంబంధించిన మేజర్ వర్క్ ఇప్పటికే మొదలైందట. వివరాల్లోకెళ్తే.. విజువల్ ఎఫెక్ట్స్‌కి పెద్ద పీట వేసే దర్శకుల్లో రాజమౌళి ఒకరని ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. మహేష్‌తో ఆయన చేస్తున్న సినిమాలో కూడా వీఎఫ్ఎక్స్‌దే మేజర్ పార్ట్. మామూలుగా గ్రీన్ మ్యాట్, బ్లూమాట్‌లపై షూటింగ్ పూర్తయ్యాక, వీఎఫ్ఎక్స్ వర్క్ జరుగుతుంది. కానీ ఈ సినిమాకోసం ఈ ప్రాసెస్‌ని రివర్స్ చేశారట రాజమౌళి.ముందు విజువల్ ఎఫెక్ట్స్‌కి సంబంధించిన పనులు పూర్తి చేసి, తర్వాత షూటింగ్ మొదలుపెడతారట. వీఎఫ్ఎక్స్ పూర్తయ్యాక, షూటింగ్ చేసి, రెండింటిని మెర్జ్ చేయడం హాలీవుడ్ తరహా ప్రక్రియ. ఇప్పటికే 40శాతం వీఎఫ్ఎక్స్ వర్క్ పూర్తయిందని ఇన్‌సైడ్ టాక్. దీన్ని బట్టి ఈ సినిమా రాజమౌళి గత చిత్రాల్లా కాకుండా, త్వరగానే పూర్తయ్యే అవకాశం ఉందని తెలుస్తున్నది. డిస్నీ లాంటి హాలీవుడ్ సంస్థలు ఈ సినిమా నిర్మాణంలో భాగస్వామ్యం అవుతున్నట్టు సమాచారం.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.